# గుంటూరు వార్త

## ఏడేళ్ల బాలుడు పై
# వీధి కుక్కల దాడి

### గొంతు,ఒంటిపై గాయాలతో జిజిఎచ్‌లో చికిత్స పొందుతున్న బాలుడు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 17 ( ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలోని నల్లచెరువు ప్రాంతంలో ఏడేళ్ల పసి బాలుడు పై మంగళవారం తెల్లవారుజామున వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో ఆ ప్రాంతానికి చెందిన ఏడేళ్ల బాలుడు షేక్. మొహిన్ అక్రమ్ గొంతుపై, భుజాలు,ఒంటిపై తీవ్ర గాయాలు అయ్యాయి.



గాయాల పాలైన బాలుడ్ని తల్లిదండ్రులు, స్థానికులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గుంటూరు నగరంలో వరుసగా వీధి కుక్కల దాడులలో పసిపిల్లలు బలవుతున్నారు. వీధి కుక్కల దాడులతో గుంటూరు నగరవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు, సిపిఐ నాయకులు కార్పొరేషన్ వద్ద ఆందోళన, ధర్నా చేసేందుకు మంగళవారం మధ్యాహ్నం భారీగా చేరుకున్నారు. సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో సైతం నగరంలో జరిగే వీధి కుక్కల దాడులపైనే సుదీర్ఘమైన చర్చ జరిగింది. అలానే లాలాపేట పోలీసులు కార్పొరేషన్కు చేరుకున్నారు. స్థానికంగా ఒక వ్యక్తి అక్కడ వీధి కుక్కలను పెంచుతూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుక్కల దాడుల గురించి ప్రశ్నిస్తే తమపై దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ కి చేరుకున్న బాధితుడి తల్లిదండ్రులు, స్థానికులు, సిపిఐ నాయకులను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు పిలిపించి చర్చించారు. నగర కమిషనర్ కే మయూర్ అశోక్ తో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ ఏరియాలో కుక్కలను పట్టుకొని ఏబీసీ సెంటర్లకు తరలిస్తామని స్పష్టం చేశారు.

## పాక్సో కేసులో నిందితుడికి 10ఏళ్ల జైలు శిక్ష

**గుంటూరు,మార్చి 17, ప్రభాత వార్త ప్రతినిధి :** బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 వ2 సంవత్సరంలో ఏడు సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శైల జ 10



సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ. 5000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. రాష్ట్ర ప్రభుత్వం వారు భాదిత మైనర్ బాలిక కు రూ. 75000 ను పరిహారం క్రింద చెల్లింపు చేయాలని తీర్పులో వెలువరించారు.కేసు వివరాల్లోకి వెళితే వేటపాలెం మండలం, అక్కాయ పాలెం పంచాయతీ చీరాల ఇంజనీరింగ్ కాలేజీ వెనుక ఉ న్న జంగిలి కోటేశ్వరరావు కాలనీకి చెందిన 7 సంవత్సరాల మైనర్ బాలిక మూడ వ తరగతి చదువుతుంది. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన నిందితుడు 45 సంవత్సరాల వయస్సు కలిగిన బిట్ల అలియాస్ పిట్ల సూరిబాబు అనే అతను మైనర్ బాలికను అదే కాలనీలో నిర్మాణంలో ఉన్న ఒక డాబా ఇంటి లోనికి తీసుకొని వెళ్ళి అఘాయిత్యానికి పాల్పడడ్డాడు. బాలి క జరిగిన విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలుపగా, బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీరాల రూరల్ ఎస్ ఐ చంద్ర శేఖర్ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. సదరు కేసు ఒంగోలు పోక్సో కోర్టులో విచారణకు రాగా బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ స్వీయ పర్యవేక్షణలో చీరాల డీఎస్పీ మొయిన్ , చీరాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. శేషగిరిరావు, చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్ర శేఖర్ కోర్టులో సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సమయానికి కోర్టులో హాజరుపరిచారు. స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు కోర్టులో వాదించి నిందితుని పై నేరాన్ని తగిన సాక్ష్యలతో నిరూపించారు.ఈ క్రమంలో ఒంగోలు స్పెషల్ కోర్టు న్యాయమూర్తి కె. శైలజ నిందితునికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ. 5000 నగదు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించి, సమర్ధవంతంగా ట్రయల్ నిర్వహించి నిందితుడికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులకు, కోర్టు మానిటరింగ్ సిబ్బందికి, పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### ప్రతి మంగళవారం మహిళా గ్రీవెన్స్ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మార్చి17,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని





తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. మహిళల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే, వాటిని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. సమిష్టి కృషి ద్వారానే వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ ప్రతి మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుందని, మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకోవడానికి ఈ వేదిక ఉపయోగ పడు తుండటం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే అనేక సమస్యలను పరిష్కరించి మహిళలకు న్యాయం చేయగలిగి నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏకైక మహిళా ఎమ్మెల్యేగా మహిళల పట్ల ప్రత్యేక బాధ్యతతో పనిచేస్తున్నా నని తెలిపారు. మహిళల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని వేగంగా పరిష్కరించడం తమ కర్తవ్యమని పేర్కొన్నారు.

అలాగే నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెలలోనే సుమారు 3000 కుక్క కాటుకు సంబంధించిన కేసులు నమోదవ్వడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంద న్నారు. వీధి కుక్కల సమస్య ఒకరి సమస్య కాదని, ఇది సమాజం మొత్తానికి సంబంధించి నదని పేర్కొన్నారు. ప్రజలు, జంతు ప్రేమికులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి పనిచేస్తేనే దీని పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు. కేవలం ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా మాత్రమే సమస్యకు పూర్తి పరిష్కారం రాదని, సమగ్ర ప్రణాళిక అవసరమని చెప్పారు.జంతు ప్రేమికులు కూడా సమస్య తీవ్రతను అర్థం చేసుకొని మానవుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సహకరించాలని కోరారు. త్వరలో అన్ని వర్గాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యకు స్థిరమైన పరిష్కారం కనుగొనే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గుంటూరు యతీరాజు నగర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మార్చి 17,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని 21వ డివిజన్ యతీరాజు నగర్ 2వ లైన్‌లో డివిజన్ టీడీపీ అధ్యక్షులు "చిన్న మస్తాన్ వలి నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ముస్లిం సోదరులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు తొలుత ప్రత్యేక దువాలో పాల్గొని, ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదర, సోదరీమణులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొని, వారికి స్వయంగా వడ్డించి తన ఆత్మీయతను



చాటుకున్నారు.రంజాన్ మాసం మనకు సహనం, సేవాభావం, దాతృత్వం వంటి గొప్ప విలువలను నేర్పుతుందని గళ్ళా మాధవి పేర్కొన్నారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్,మార్చి17,ప్రభాతవార్త:** మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు "దివ్యాంగ శక్తి" కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ఉచిత బస్ సౌకర్యాన్ని ప్రారంభించి,తాడేపల్లి,మంగళగిరి ప్రాంతాల్లో పర్యటించనున్న సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తో కలిసి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తాడేపల్లి,మంగళగిరి ప్రాంతాలలో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.ముఖ్యంగా ఏపీఎస్ఆర్టీసీ ఎండి బాల సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో "దివ్యాంగ శక్తి" కార్యక్రమం ప్రారంభం, అనంతరం ముఖ్యమంత్రి మంగళగిరి పట్టణంలోని ఆర్.టి.సి బస్టాండ్ నుండి ఉండవల్లి గ్రామ బస్టాండ్ వరకు నిర్వహించనున్న "బస్ యాత్ర" ను దృష్టిలో ఉంచుకుని, యాత్ర మార్గమంతా రూట్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, జనసంచారం నియంత్రణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు.బస్ యాత్ర మార్గమంతా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి భద్రత విషయంలో ఎలాంటి నిరక్ష్యం సహించబడదని,ట్రాఫిక్ డైవర్షన్లను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని,సున్నిత ప్రాంతాలలో అదనపు పోలీసు బలగాలను మోహరించాలని,సీసీ కెమెరాలు, చెక్‌పోస్టుల ద్వారా నిరంతర నిఘా నిర్వహించాలని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని,అలాగే, బస్ యాత్ర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,అన్ని విభాగాల మధ్య సమన్వయం కలిగి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సామ్రాజ్యం, అదనపు ఎస్పీ జి.వి. రమణ మూర్తి, ఎం.టి.ఎం.సి మున్సిపల్ కమిషనర్ అలీం భాషా, నార్త్ డిఎస్పీ మురళీకృష్ణ,ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, తాడేపల్లి,మంగళగిరి పోలీసు స్టేషన్ల సీఐలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు మంగళగిరిలో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

### హాజరుకానున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, మార్చి 17, ప్రభాతవార్త :** దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని నేడు మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారురాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు కూటమి ప్రభుత్వ ఉగాది కానుక



ప్రకటించనుంది.దివ్యాంగ్ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాం గులు, సహాయకులకు లబ్ది చేకూరనుంది. దివ్యాంగు లకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ రాష్ట్ర ప్రభుత్వం కల్పించనున్నారు.40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు చేయనున్నట్లు అధికారులు ప్రకటిం చారు.4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు"దివ్యాంగ శక్తి విస్తరణ ఉంటుంద న్నారు.ఈ పథకం అమలు కోసం ఏడాదికి రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనున్న ప్రభుత్వం ప్రకటించింది.నేడు దివ్యాంగ శక్తి పథకాన్ని మంగళగిరి నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ లతో కలిసి ముఖ్యమంత్రిఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో కలిసి ప్రయాణించనున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మాధవ్ ప్రయాణం చెయ్యనున్నారు. అనంతరం దివ్యాంగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ విందు కు ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగ్ శక్తి కార్యక్రమాన్ని ఆయా స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభించ నున్నారు.ఆర్టీసీ బస్సులో దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యేలు ప్రయాణించ"నున్నారు..అనంతరం దివ్యాంగులతో కలిసి ప్రజా ప్రతినిధులు భోజనం చేయనున్నారుఇప్పటికే ప్రభుత్వం స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పించింది.స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు.స్త్రీ శక్తి పథకం కోసం ఇప్పటి వరకు రూ.1826 కోట్లకు పైగా ఖర్చు చేసిందని అధికారులు తెలిపారు.

### వీధి కుక్కలతో ఎదురయ్యే సమస్యల శాశ్వత పరిష్కారానికి
## యుద్ధ ప్రాతిపదికన చర్యలు
### నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 17, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో వీధి కుక్కల ఏరి వేతకు నగర కమిషనర్ కే మయూర్ అశోక్ ఆదేశాల అనుసరించి కార్పొరేషన్ సిబ్బంది రంగంలోకి దిగారు. గుంటూరు నగరంలో వరుసగా వీధి కుక్కల దాడులలో పసిపిల్లలు తీవ్రగాయాలు పాలవటం, కొంతమంది ప్రాణాలు కోల్పోవడంతో ఆయా పిల్లల తల్లిదండ్రులు






తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గతంలో రెండు సంఘటనలు సంచలనం సృష్టించగా, మంగళవారం తెల్లవారుజామున నల్ల చెరువు ప్రాంతంలో ఏడు సంవత్సరాల పసిపిల్ల వాడిపై వీధి కుక్కల దాడి జరిగింది. ఈ ఘటనలో ఆ బాలుడి గొంతు పై, భుజం ఒంటిపై తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో భయాందోళన గురైన తల్లిదండ్రులు ఆగమేఘాలపై చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో కమిషనర్ స్పంద కమిషనర్ కే మయూర్ అశోక్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన కార్పొరేషన్ సిబ్బంది ఇది కుక్కల ఏరి వేతకు రంగంలోకి దిగారు. ఈనెల 13 నుంచి 17వ తేదీ వరకు 117 వీధి కుక్కలను పట్టుకోవడం జరిగిందని, నల్లచెరువు ప్రాంతంలో మంగళవారం ఒక్కరోజే 100 వీధి కుక్కలను పట్టుకొని పొన్నూరు రోడ్డులోని ఏబీసీ సెంటర్కు తరలించడం జరిగిందని కమిషనర్ వెల్లడించారు. నగరంలో వీధి కుక్కలతో ఎదురయ్యే సమస్యలు పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ వెల్లడించారు. వీధి కుక్కలకు నియంత్రణ చేసేందుకు శాస్త్ర చికిత్సలు, యాంటి రాబిస్ ఇంజక్షన్ వంటివి క్రమ పద్ధతిలో చేశాక వాటిని తిరిగి ఆయా ప్రాంతాల్లో వదిలిపెట్టడం జరుగుతుందని వెల్లడించారు. వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఇరువురు వ్యక్తులు అరెస్టు

**గుంటూరు క్రైమ్, మార్చి17,ప్రభాతవార్త:** రహస్యంగా నెంబర్లు ఆట ఆడుతున్న ఇరువురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని మంగళవారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం అండలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని,శ్రీనగర్,4 వ లైన్ వద్ద ఆన్లైన్ నందు సింగిల్ నెంబర్ ఆడుతున్నారని ఎస్బి వారికి సమాచారం రాగా ఎస్బి సీఐ 1కి తెలియపరచి టాస్క్‌ఫోర్స్ సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ కృష్ణ బాజీ, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆర్గనైజర్ సగర కాలనీకి చెందిన యు.ఏసుబాబు,శ్రీనగర్4వ లైనుకు చెందిన ఎమ్. శ్రీనివాసరావు వారి సెల్ ఫోన్ చెక్ చేయగా డిపి బాస్ బోస్టన్ ఆన్లైన్ ద్వారా సింగల్ నెంబర్ గేమును సెల్ఫోన్ ద్వారా ఆడుతున్నారని నిర్ధారించి వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2 సెల్ ఫోన్లు,1 టు వీలర్,1810 / రూపాయలు స్వాధీనం చేసుకున్నారు తదుపరి విచారణ నిమిత్తం అరండల్ పేట పోలీస్ స్టేషన్ కి వారిని తరలించారు.

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంను పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్,మార్చి17,ప్రభాతవార్త:** మంగళగిరిలోని జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయం వద్ద ఇటీవల జరిగిన సంఘటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీతో పాటు ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు,ఎస్బీ సీఐ1 అలహరి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు విధులు, చెక్‌పోస్టులు,సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థలను పరిశీలించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తత, విధుల్లో కట్టుదిట్టమైన చర్యలు, సందర్శకులను తనిఖీలుచేసి , అనుమానాస్పద వ్యక్తులపై నిఘా వంటి అంశాలపై ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళగిరి లోకల్ పోలీస్ తో కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, స్పెషల్ బ్రాంచ్,ఇంటలిజెన్స్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు..

## రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలి

### మంగళగిరిలో ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి.

మంగళగిరి, మార్చి 17, ప్రభాతవార్త: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పమే మన ఏకైక లక్ష్యం కావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరి సమీపం చినకాకానిలోని మయూరి టెక్ పార్క్ భవనం ఐదో అంతస్తులో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందుగా టెక్ పార్క్ ప్రాంగణానికి చేరుకున్న



మంత్రి లోకేష్ కు అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. కార్యాలయం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఏపీఈడీబీ ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తూ.. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలి. ఒప్పందాలు కాకుండా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలి. యువగళం పాదయాత్ర సమయంలో యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాను. జీడీ నెల్లూరులో పాదయాత్ర చేస్తున్న సమయంలో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం వద్దని, తమ పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించాం. దేశానికి వచ్చిన వంద రూపాయల పెట్టుబడుల్లో 25 రూపాయాలు ఏపీకి వచ్చాయి. ఇందుకు ఈడీబీ బృందానికి అభినందనలు. సీఈవో సాయికాంత్ వర్మకు నా హృదయపూర్వక అభినందనలు.

**ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి..**

గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి. ఇప్పుడు మనం మరింత స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉంది. ఎన్ని ఉద్యోగాలు కల్పించామన్నదే ముఖ్యం. రిలయన్స్ సీబీజీ ప్రాజెక్ట్ వల్ల పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయి. ఇది ప్రారంభం మాత్రమే. ఉద్యోగాల కల్పనే మన సింగిల్ ఎజెండాగా ఉండాలి. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలి. ఛాలెంజ్ గా తీసుకోవాలి. మన ఏకైక లక్ష్యం 20 లక్షల ఉద్యోగాల కల్పన అని ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. మీ అందరూ మీకు కేటాయించిన క్లస్టర్‌లో నిపుణులుగా మారాలి. ఇప్పటికే సుమారు 22 క్లస్టర్లను గుర్తించాం. వర్టికల్ ఇంటిగ్రేషన్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్ పై దృషి సారించాలి. ఒప్పందం కుదుర్చుకున్న ప్రతి ప్రాజెక్ట్ గ్రౌండ్ కావాలి. ప్రతి ప్రాజెక్ట్ ను సమీక్షించడం జరుగుతుంది. ఏ ప్రాజెక్ట్ ఇతర రాష్ట్రాలకు వెళ్లకూడదు. అధికారులు, సిబ్బంది ఉన్నతంగా ఆలోచించాలి. ఈ నెల 23 రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తున్నాం. ఇంతటితో తృప్తిపడకూడదు. ఎందుకు ఐదు స్టీల్ సిటీలు నిర్మించకూడదు? అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ చివరినాటికి ఉండవల్లి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ అందుబాటులోకి వస్తుంది. ప్రతిఒక్కరం ఎంతో కష్టపడుతున్నాం. దేశం, రాష్ట్రం, ఈడీబీ గర్వపడే విధంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ ఎమ్.అభిషిక్త్ కిషోర్ ఇతర ఉన్నతాధికారులు ఎంటీ కృష్ణబాబు, సౌరభ్ గౌర్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కదారి పడుతున్న గ్యాస్ సిలిండర్లు

### -బ్లాకులో అధిక ధరలకు అమ్మకాలు
### -ఇబ్బంది పడుతున్న వినియోగదారులు

**కారంపూడి, మార్చి 17 ప్రభాతవార్త:** గ్యాస్ సిలిండర్లను గృహ వినియోగదారులకు సక్రమంగా అందించాలని, ప్రభుత్వం నిర్దేశిస్తే గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నారు. మండలంలో భారత్ గ్యాస్, హెచ్‌పీ గ్యాస్, వినియోగదారులకు అందిస్తున్నారు. ఇటీవల నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో వంట గ్యాస్ సరఫరాలో ఏర్పడిన ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం బుకింగ్ నిబంధనల్లో కీలకమార్పు చేసింది. దీనిని



ఆసరాగా చేసుకున్న గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారుల గ్యాస్ బుక్కులను తీసుకుని వారితో ఈకేవైసీ చేయించి గ్యాస్ కుండలను తరలిస్తున్నారు. కొందరు వ్యక్తులు గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు రూ.వెయ్యి వరకు ముట్టజెప్పి అధిక ధరలకు బ్లాకులో అమ్మకాలు చేస్తున్నారు. భారత్, హెచ్‌పీ సిలిండర్ల ఏజెన్సీలు అక్రమార్కులకు అండగా ఉంటూ వారికి అందిస్తున్నారు. వినియోగదారులకు వచ్చిన సిలిండర్లు వారికి అందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. గ్యాస్ ఏజెన్సీలు దళారులకు అండగా ఉంటున్నారని తెలుస్తుంది. బహిరంగంగానే ఏజెన్సీలు గ్యాస్ బండలను దళారులకు అమ్ముతున్నా అధికారులు మాత్రం తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. గ్యాస్ ఏజెన్సీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గృహ వినియోగదారుల అవసరాలకు సరిపడా ఎల్పీజీ సిలిండర్లు సమృద్ధిగా ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని జిల్లా ఉన్నతాధికారులు తెలుపుతున్నారు. వంటగ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినా, గ్యాస్ ఏజెన్సీలు మాత్రం ఖాతరు చేయడం లేదు. బ్లాకులో 1600 నుంచి రూ.2000 వరకు అమ్మలు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. గ్యాస్ బండలు సక్రమంగా అందక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. గ్యాస్ ఆఫీసుల చుట్టూ గంటల తరబడి ఉన్నప్పటికీ ఏజెన్సీలు సాకులతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఏజెన్సీలు డెలివరీ వ్యవస్థ ద్వారా గృహాలకు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారు. గ్యాస్ సరఫరా విషయంలో సమస్యలు ఉత్పన్నమైతే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ ఏజెన్సీలను హెచ్చరించారు. మంగళవారం భారత్ గ్యాస్ కార్యాలయాన్ని సందర్శించి వినియోగదారులకు అందించే గ్యాస్ సక్రమంగా అందించాలని ఆదేశించారు. వినియోగదారులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## హోంగార్డు కుటుంబానికి చేయూత

**గుంటూరు క్రైమ్, మార్చి17,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా పోలీస్ హోంగార్డు విభాగంలో తెనాలి కమ్యూనికేషన్ రిపీటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వేజెండ్ల.శ్రీనివాసరావు ది.28.11.2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు.ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా సమకూర్చి, మొత్తం రూ.2,20,810/ను ఈ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హోంగార్డులు తమ సహచరుని కుటుంబానికి అండగా నిలిచి ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందించడం వారి ఐక్యతకు, సేవా భావానికి నిదర్శనమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మరణించిన హోంగార్డు కుటుంబానికి పోలీస్ శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అదేవిధంగా, గుంటూరు జిల్లా పోలీస్ కమ్యూనికేషన్ విభాగ సిబ్బంది స్వచ్ఛందంగా కలిసి, దివంగత శ్రీనివాసరావు కుమారుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ.1,00,000/ విలువైన పోస్టల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (కెవిపి) బాండ్‌ను మంగళవారం ఎస్పీ,డీఎస్పీసి ఐ/సి ఐసి సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బొమ్ము ఉమామహేశ్వరరెడ్డికి ఉగాది పురస్కారం

**గుంటూరు కల్చరల్,మార్చి 17,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం ఉపాధ్యక్షులు,గుంటూరు జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షుడు,కవి,రచయిత బొమ్ము ఉమామహేశ్వరరెడ్డికి హైదరాబాదులని తుర్కా మంజిల్‌లోని పరిణయ ఫంక్షన్‌హాల్లో జరిగిన కార్యక్రమంలో తెలుగు భాషా సాహిత్య సేవలకు ఉగాది పురస్కారం రెడ్డిగర్జన పత్రికా సంపాదకులు ,నిర్వాహకులు,పాపిరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

# న్యాయస్థాన జోక్యంతో పిల్లల భవిష్యత్తుకు భరోసా

-హైకోర్టు తీర్పు పట్ల పిల్లల తల్లిదండ్రుల హర్షం
-నిర్మల సి బి ఎస్ ఇ యాజమాన్యంపై చర్యలకు డిమాండ్
-హైకోర్టు అడ్వకేట్ బేతపల్లి సూర్యనారాయణ

**మంగళగిరి, మార్చి 17, ప్రభాతవార్త** : లక్షలాది రూపాయలు వెచ్చించి చదివిస్తే పిల్లల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా మంగళగిరి మండలం ఆత్మకూరు నిర్మల సిబిఎస్ఈ పాఠశాల యాజమాన్యం వ్యవహరించిందని హైకోర్టు అడ్వకేట్ బేతపల్లి సూర్యనారాయణ అన్నారు. మంగళగిరి మండలం ఆత్మకూరు నిర్మల సీబీఎస్ఈ పాఠశాల నందు 2024 25 సంవత్సరాలలో 83 మంది 10 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఒరిజినల్ మార్కుల జాబితాలు జారీ చేయని నేపథ్యంలో వారి తల్లిదండ్రులు హైకోర్టును



ఆశ్రయించారు. ఈ క్రమంలో పిల్లలకు ఒరిజినల్ మార్కుల జాబితాలను అందించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. దీనిపై పిల్లల తరఫున వాదనలు వినిపించిన హైకోర్టు అడ్వకేట్ బేతపల్లి సూర్యనారాయణ, పిల్లల తల్లిదండ్రులతో కలిసి మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అడ్వకేట్ బేతపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ, 2024 25 సంవత్సరాల్లో నిర్మల సీబీఎస్ఈ పాఠశాల నందు పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు యాజమాన్యం ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. పిల్లల తల్లిదండ్రులు ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం పాఠశాల వద్ద ధర్నా చేశారని తెలిపారు. న్యాయం చేయకపోగా పోలీసుల చేత బెదిరింపులకు పాల్పడి అక్రమంగా అరెస్టు చేయించారని తెలిపారు. అంతేకాకుండా డూప్లికేట్ అని ముద్రించి వీటితో సరిపెట్టుకోండి అంటూ యాజమాన్యం నిరక్ష్య ధోరణి అవలంబించిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో తన జూనియర్ బాణావత్ నాగమణి ద్వారా తల్లిదండ్రులు తనను నాశ్రయించారని పేర్కొన్నారు. హైకోర్టులో రిట్ పిటిషన్ వేయటం జరిగిందని తెలిపారు. సీబీఎస్ఈ బోర్డు తరఫున న్యాయవాదులు వినిపించిన వాదనలకు కోర్టు అంగీకరించలేదని పేర్కొన్నారు. పిల్లలకు టెన్త్ క్లాస్ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందేనని తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఈనెల 9వ తేదీన గౌరవ జస్టిస్ న్యాపతి విజయ్ తీర్పు వెలువరించారని పేర్కొన్నారు. రెండు వారాల లోగా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని తీర్పు ఇవ్వటం సంతోషించదగ్గ విషయమని అన్నారు. నిర్మల పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి ఒరిజినల్ సర్టిఫికెట్లు పోగొట్టుకున్నప్పటికీ పిల్లలకు తిరిగి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ 2014లో తీర్పు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ప్రముఖంగా ఉన్న పాఠశాల యాజమాన్యం పిల్లలను ఈ విధంగా వేధించి ఇబ్బందులు గురి చేసినప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు దివ్య, అనూష, శ్రీనివాసరాజు లు మాట్లాడుతూ, న్యాయస్థానాలకు వెళ్తే న్యాయం జరగదు అనేది అవాస్తవమని న్యాయస్థానాలలో న్యాయం జరుగుతుంది అనేది తమ విషయంలో రుజువైందని తెలిపారు. తమ పిల్లలకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ హైకోర్టు తీర్పు ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. తమకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. హైకోర్టు అడ్వకేట్ బేతపల్లి సూర్యనారాయణకు వారు ఘనంగా సన్మానించారు. జూనియర్ న్యాయవాది బాణావత్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవికి ఘన నివాళి

**గుంటూరు విద్య మార్చి 16 ప్రభాతవార్త:** గుంటూరు నగరము నందలి శ్రీ వికాస్ విద్యా సంస్థల ఆవరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి..కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాష్టారు ముఖ్య అతిథిగా హాజరై,పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా రాజా మాష్టారు విద్యార్థినీ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి



పొట్టి శ్రీరాములు 125వజయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత మనందరిపైనా ఉందని తెలిపారు., ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాజధానిలో 6 ఎకరాల స్థలము కేటాయించి పొట్టిశ్రీరాములు జ్ఞాపకార్థం 58 అడుగుల విగ్రహాన్ని,స్మృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న సందర్భముగా ముఖ్య మంత్రి చంద్ర బాబు కి, కూటమి ప్రభుత్వ ఆలోచన అమలుకు కృషి చేసిన విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,సహకరించిన కూటమి ప్రభుత్వ పెద్దలకు అభినందనలు తెలిపారు.,పొట్టి శ్రీరాములు తనప్రాణత్యాగంతో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికారని పేర్కొన్నారు..సమాజంలో పేదలు, బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి జీవితాంతం ఆయన కృషి చేశారని.ఆయన దేశభక్తి, త్యాగం, సేవాభావం, ఐక్యత భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని,అమరజీవి పొట్టి శ్రీరాములుగారి ఆశయసాధనకు అందరం కృషిచేద్దామని దాసరి రాజా మాష్టారు తెలిపారు.కార్యక్రమములో ప్రోగ్రామ్ ఆర్డినేటర్ భాస్కరరావు,స్కూల్ డీన్ శ్రీదేవిరాజామాష్టారు తదితరుల ఎపాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**కొల్లూరు, మార్చి 17, (ప్రభాతవార్త) :** కొల్లూరు మండల పరిధి కిష్కిందపాలెం గ్రామంలో మంగళవారం అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఆనందబాబు ఇంటింటికి వెళ్ళి రైతులను ప్రత్యక్షంగా కలుసుకుని అన్నదాత సుఖీభవ పథకంపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి కరపత్రాలు అందజేస్తూ పథకం



ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సాయం అర్హతలు మరియు ప్రయోజనాలు గురించి వివరంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ప్రసాద్, మండల స్థాయి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**కొల్లిపర, మార్చి 17, ప్రభాతవార్త:** విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిణి ఝాన్సీలత చెప్పారు.మంగళవారం మండలంలోని దావులూరి ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల హాజరుశాతాన్ని గమనించారు. విద్యార్థుల సామర్థ్యాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థులకు ప్రణాళికాబద్ధమైన విద్యను బోధించాలని చెప్పారు.విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులతో చర్చిస్తుండాలని తెలిపారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు,సూచనలిచ్చారు. విద్యార్థులు లక్ష్యాలను సాధించే దిశగా విద్యలో పోటీపడాలని ఝాన్సీలత వివరించారు.

# సత్ప్రవర్తనతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

## -డిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం



**వట్టిచెరుకూరు, మార్చి17, ప్రభాతవార్త :** సత్ ప్రవర్తనతో విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని జనసేన పార్టీ నాయకులు, డిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, టిడిపి గుంటూరు పార్లమెంట్ కార్యదర్శి గంటా మోలిక పేర్కొన్నారు.మండలంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా, ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిఎంఎస్ చైర్మన్ హరిబాబు, గంట మోలిక హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు తమ విద్యను సమాజ సేవ కోసం వినియోగించాలని గుణత లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలియజేశారు. కళాశాలలో గడిపిన కాలాన్ని, మధుర జ్ఞాపకాలను గుర్తుంచుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో ఘనమైన కీర్తిని ఈ కళాశాలకు అందించారని, మంచి మార్కులు సాధించి, దేశ విదేశాల్లో ఉన్నత స్థితిలో ఉపాధి పొందుతున్నారని అన్నారు. అలాంటి విద్యార్థులను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. మంచి నైపుణ్యత కలిగిన అధ్యాపక బృందం ఈ కళాశాలలో ఉందని, మంచి ప్రశాంత వాతావరణంతో కళాశాల ప్రాంగణం ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులాగానే ఈ బ్యాచ్ విద్యార్థులు కూడా సమయాన్ని సక్రమంగా సద్వినియోగించుకుని మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.మన జీవితం మన చేతిలోనే ఉందని తెలియజేస్తూ విద్యార్థుల అందరూ కూడా ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. సీనియర్ విద్యార్థులు కళాశాలలో తమ అనుభవాలను పంచుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందిస్తూ యాజమాన్యం, మరియు అధ్యాపకులు భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ప్రారంభంలో అతిథులకు కళాశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల చైర్మన్ చందు రామారావు, కార్యదర్శి చందు విజయలక్ష్మి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డివివిఎస్ ఫణికుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె.కిరణ్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ చందు రవికుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందు బాబురావు, వివిధ శాఖల హెచ్ఓడీలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కవి కుమార్ రాజుకి ఉగాది పురస్కారం

**వట్టిచెరుకూరు, మార్చి17, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలానికి చెందిన అభ్యుదయ, ఆధునిక భావ కవి బుర్రి కుమార్ రాజుని ఉగాది పురస్కారం వరించింది. విశ్వ సాహితీ కళావేదిక మరియు వేమన కవితామయం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా, చిలకపాలెంలోని శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ సెమినార్ హాల్లో మంగళవారం ఉగాది సందర్భంగా కవి సమ్మేళన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సమ్మేళనంలో కవి



కుమార్ రాజు పాల్గొని ఖైజై తెలుగుతల్లిఖీ అనే కవిత గానంతో సభికులను అలరించారు. తనకున్న సాహిత్య సన్నిహిత సంబందాలను సాటి కవులతో పంచుకొని ఖైజై తెలుగుతల్లిఖీ కవితా గానం వినిపించారు. దీనితో కవులు, సభికులు మంత్రముగ్ధులై ఆలకించి తమ కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. అనంతరం విశ్వ సాహితీ కళావేదిక చైర్పర్సన్ కొల్లి రమాదేవి, వేమన కవితామయం అధ్యక్షులు షేక్.మొహమ్మద్ రఫీ, తదితర ప్రముఖుల చేతుల మీదుగా కుమార్ రాజుకి మెమొంటో, శాలువా, ఉగాది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవి బుర్రి కుమార్ రాజు మాట్లాడుతూ..కవిత గానంలో తనకున్న అనుభవంతో ఉగాది తెలుగు సాహితీ ప్రతిభా పురస్కారం పొందడం ఆనందంగా ఉందన్నారు. పురస్కార గ్రహీతకు గుంటూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎంఎస్ సుభాని, నానా, బొమ్మ ఉమామహేశ్వర్ రెడ్డి, బండి కళ్ళు జమదగ్ని, జానీ భాష, తదితరులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉగాది పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో స్థిరమైన ఆదాయం

**కొల్లిపర, మార్చి 17, ప్రభాతవార్త:** ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా స్థిరమైన ఆదాయాన్ని రైతులు పొందవచ్చునని ఉద్యానవనశాఖ డిహెచ్‌వో రవీంద్రబాబు చెప్పారు.మంగళవారం కొల్లిపరలోని ఆరిమండవారి కళ్యాణ మండపంలో ఆయిల్‌ఫామ్ సాగుపై జరిగిన శిక్షణా కార్యక్రమానికి ఉద్యానవన శాఖ



హెచ్‌వో శ్రీనిత్య అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించి ఆయిల్‌ఫామ్ సాగును చేపట్టడం ద్వారా దీర్ఘకాలిక లాభాలను పొందవచ్చని చెప్పారు.ఆయిల్‌ఫామ్ సాగు చేస్తే పూర్తిస్థాయి సబ్సిడీ కింద మొక్కలను పొందవచ్చన్నారు.అలాగే రైతులు సాగుచేసిన దిగుబడులను సులభంగా విక్రయించుకునే విధానం ఉందన్నారు.ఆయిల్‌ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధికర లాభాలు పొందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక,తహశీల్దార్ సిద్ధార్థ,ఎంపిడివో విజయలక్ష్మి, జోనల్ ఆఫీసర్ వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో వైద్య రంగంలో ఉత్తమ ఫలితాలు

## - హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ విభాగంలో జాతీయ సదస్సులో వక్తలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి17, ప్రభాతవార్త: భవిష్యత్‌లో అన్ని రంగాలు కృత్రిమమేధస్సు ద్వారా సత్ఫలితాలు సాధిస్తాయని ఏఎన్‌యు వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. ఏఎన్‌యులోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్



ఆధ్వర్యంలో రూసా 2.0 సహకారంతో " ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్: ఎమర్జింగ్ ట్రెండ్స్ ఛాలెంజస్ అండ్ ఫ్యూచర్ డైరెక్షన్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ఇక్కడి బాలమోహన్‌దాస్ సెమినార్ హాల్‌లో ప్రారంభమైంది. ఈ సదస్సుకు విభాగాధిపతి, సదస్సు డైరెక్టర్ ఆచార్య బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి ఆచార్య గంగాధరరావు సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. ఆరోగ్య రంగంలో కృత్రిమమేధస్సు , మెషీన్ లెర్నింగ్ ప్రధానపాత్ర పోషించనున్నాయని అన్నారు. వ్యాధుల నిర్ధారణ, రోగులకు వైద్యసేవలు, ఔషదాల తయారీ, ప్రయోజనం, వ్యతిరేకతలు తద్వారా పేషెంట్ సేఫ్టీకి ఖచ్చితత్వ ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సర్జరీ రంగంలో అద్భుతమైన ఫలితాలు రానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. కృత్రిమమేధస్సుతో రోగుల వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన సమయంలో చికిత్సద్వారా ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డివిసి హాస్పటల్స్ డైరెక్టర్ డాక్టర్ ధూళిపాళ్ళ వీర వైష్ణవి మాట్లాడుతూ కృత్రిమమేధస్సుతో వైద్య సేవల రంగంలో పెనుమార్పులు, మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. ప్రతీ వైద్యుడు వృత్తి విలువలతో, మానవత్వంతో చికిత్సలు చేయాలని సూచించారు. డివిఎస్ హాస్పటల్స్‌లో అదే విధానం అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. గౌరవ అతిధులుగా పాల్గొన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డేటా ఎనలిటిక్స్ కంపెనీ సిఇఒ ఇంద్రజిత్ అన్నే మాట్లాడుతూ కృత్రిమమేధస్సు ఎంతగానో అభివృద్ధి చెందుతుందని వైద్య రంగంలో కృత్రిమమేధస్సు కీలకపాత్ర పోషిస్తుందని వివరించారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య బట్టు నాగరాజు మాట్లాడుతూ సదస్సు ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాలలో కృత్రిమమేధస్సు వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వైద్య రంగ సేవల్లో దాని ప్రభావాన్ని తెలియజేసే ఉద్దేశ్యంతో సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎల్.ఉదయకుమార్, ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్ఎస్ఎన్ .రవికుమార్, విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష రొద్ద, గుంటూరు జిజిహెచ్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఛీఫ్ డాక్టర్ అనీల్‌లు మాట్లాడారు. అనంతరం ఏఐ- ఎంఎల్‌పై జరిగిన ప్లీనరీలో గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి.రమణ, ఆర్కా హాస్పటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ అండ్ డైరెక్టర్ డాక్టర్ హేమంత్ మాకినేని, రాజశేఖర్ హాస్పటల్ ఎండి డా. కె.రాజశేఖర్ రెడ్డి, గుంటూరు జిజిహెచ్ నాట్కో సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. వెంకటరెడ్డి, ఏఎన్‌యు కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ కంపా లావణ్య, నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ కన్సల్టెంట్ డా.జ్యోతిలు చర్చలు జరిపారు. ఈ సదస్సులో విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ ప్రసాద్ చుండి, డాక్టర్ డేవిడ్ రాజు, డాక్టర్ సాధిక్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, వర్సిటీ అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# రైతన్న వద్దకే ప్రభుత్వం

## సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ, టిడిపి నేత ఉప్పుటూరి.

**వట్టిచెరుకూరు, మార్చి17, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతి రైతు వద్దకే ప్రభుత్వం వెళ్లి లాభసాటి వ్యవసాయం దిశగా మార్గనిర్దేశం చేయడమే లక్ష్యంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని చింతపల్లిపాడు సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ, టిడిపి నాయకులు ఉప్పుటూరు సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని యామర్రు, చింతపల్లిపాడు, తదితర గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులతో కలసి తిరుగుతూ కరపత్రాలను రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు, చింతపల్లిపాడు సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ.. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తుందన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62 శాతం జనాభా వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును రాజుగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 25వ తేదీ వరకు

మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహిస్తానని చెప్పారు.రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా కలుసుకుని క్షేత్రస్థాయిలో లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలో అవగాహన కల్పించడంతో పాటు ప్రతి రైతు సేవా కేంద్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అక్కడ సాగులో ఉన్న పంటలు, రైతుల వివరాలను సేకరిస్తుందని చెప్పారు. మార్కెట్‌లో అధిక ధరలు లభించే పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని మూడు విడతల్లో



రైతు బ్యాంకు అకౌంట్లో జమ చేసిందని, సీఎం చంద్రబాబు బటన్ నొక్కిన గంటలోనే 99.75 శాతం మంది రైతుల ఖాతాల్లో నగదు జమ అయిందని గుర్తుచేశారు. మారుతున్న ఆహార అలవాట్లు, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ (డైవర్సిఫికేషన్) వైపు వెళ్లాలని సూచించారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో వ్యవసాయ రంగాన్ని తిరిగి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. విమర్శలు చేయడం తప్ప వైసీపీకి మరేపని లేదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీప పద్మావతి మండల వ్యవసాయ అధికారులు వివిధ గ్రామాల రైతులు, ఎన్డీయే కూటమి పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

**కొల్లిపర,మార్చి 17, ప్రభాతవార్త:** ప్రణాళికాబద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపిపి భీమవరపు పద్మావతి చెప్పారు. మంగళవారం స్థానిక మండల పరిషత్



కార్యాలయంలో ప్రజాప్రతినిధులు ,కార్యదర్శులకు శిక్షణా కార క్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదాయ వనరులను పెంచుకోవడం వలన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఎంపిడివో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దటమే ధ్యేయంగా పెట్టుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని రక్షించడం బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని చెప్పారు. గ్రామాలలో పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ,మొక్కల పెంపకం ,పర్యావరణ అనుకూల ఆవిష్కరణల వంటి వాటిపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి కేంద్రీకరిస్తే గ్రామాలు మరింత ప్రగతిపథంలో పయనిస్తాయని విజయలక్ష్మి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో దానయ్య,వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు



**పెదనందిపాడు, మార్చి 17, (ప్రభాతవార్త)** పెదనందిపాడు లోని పురాతన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా. ఆలయ ప్రధాన అర్చకులు పొన్నూరు భార్గవ్ శర్మ. కొండ కావూరి రాఘవ శర్మ. గుంటూరు సాయి సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండిస్వామివార్లకు గణపతి పూజ. పుణ్యాహవాచన. నవగ్రహ పూజ అఖండ స్థాపన. అనంతరం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం. బాలా త్రిపుర సుందరి అమ్మవారికి లలితా సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతలు అరవపల్లి కృష్ణమూర్తి లక్ష్మీ నాగేంద్రం. చక్రవర్తి మంజూష దంపతులు. అరవపల్లి రామ సుబ్బారావు . ఆలయ ధర్మకర్త దాసరి సత్యనారాయణ లకు వేద పండితులు ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలతో పాటు కూనిశెట్టి శ్రీనివాసరావు లక్ష్మీ పద్మజ. పలు భక్త భజన సమాజాల వారు పాల్గొన్నారు.

# హిందూ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ బిఈడి ప్రారంభం

**గుంటూరు విద్య ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** స్థానిక హిందూ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఈడీ, బి ఏ బి ఈ డి నూతన కోర్సు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్సిటిఈ గుర్తింపు పొందిన ఈ కోర్సు కు జాతీయస్థాయిలో ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలనుకునే వారికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ కోర్సు వలన నాలుగు సంవత్సరాల లోనే రెండు డిగ్రీలు పొందే అవకాశం ఉందని అన్నారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణమూర్తి మాట్లాడుతూ అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యమైన ఉపాధ్యాయులను సమాజానికి అందించే లక్ష్యంతో ఈ కోర్సు ని



ప్రారంభించామని, ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థినీ విద్యార్థులు ఈ కోర్సు లలో చేరటానికి అర్హులని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పిఎం ప్రసాద్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం నేపథ్యంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఈ కోర్సు ఉంటుందని, రాష్ట్రంలోని అతి కొద్ది కళాశాలలో మాత్రమే ఈ కోర్సు కు అనుమతి లభించిందని వాటిలో హిందూ కళాశాల ఒకటని అన్నారు. కళాశాల నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వేణుగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో అనేక నూతన కోర్సులను ఇటీవల కాలంలో ప్రవేశపెట్టామని వాటిలో యు జి స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా సైన్స్, బిహెచ్ఎం మరియు ఈ ఇంటిగ్రేటెడ్ బిఈడి ముఖ్యమైనవని అన్నారు. కళాశాల ఇంటర్మీడియట్ ఇంచార్జ్ డాక్టర్ అబ్బరాజు మంజుశ్రీ మాట్లాడుతూమరిన్ని వివరాలకు 97 05 38 0196 నంబర్ నందు సంప్రదించవచ్చునని తెలియజేశారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా అచీవర్స్ అవార్డులు ప్రదానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి17, ప్రభాతవార్త: ఏఎన్‌యులోని ఫార్మశీ కళాశాలలో బి.ఫార్మశీ చివరి ఏడాది విద్యార్థులకు 2025-26 ఏడాదికి బ్యాంక్ ఆఫ్ బరోడా అచీవర్స్ అవార్డ్స్‌ను అందజేసింది. మంగళవారం వర్సిటీ వీసి



గంగాధరరావు సమక్షంలో గుంటూరు బ్రాంచ్ ఛీఫ్ మేనేజర్ వుండి శ్రీనివాసరావు, క్రెడిట్ హెడ్ సాహూలు అవార్డులను అందజేశారు. ఇందులో అకడమిక్ ఎక్స్‌లెన్స్ కింద మోహమ్మద్ ఆజామ్, క్రీడా ప్రతిభకు పార్వతి, ఆల్‌రౌండర్ కేటగిరికి అమృతవర్షిణిలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.31వేల చొప్పున చెక్కులను అందజేశారు. అనంతరం బ్యాంకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తేజోమూర్తి, అధ్యాపకులు డాక్టర్ కె.ఇ.ప్రవల్లిక, రూసా కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్, ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనం మరమ్మతులకు లక్ష రూపాయలు విరాళం



**పెదనందిపాడు,మార్చి 17, (ప్రభాతవార్త)** నాగులపాడు వాస్తవ్యులు. పల్నాడు జిల్లా చీరాలలోని శ్రీ నాగ శయన నర్సింగ్ హోమ్ సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ ఆళ్ల సైదులు చౌదరి. పెదనందిపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1967లో ఎస్ఎస్ఎల్సి వరకు చదివి. అనంతరం పై చదువులు కొనసాగించి చీరాలలో డాక్టర్ గా స్థిరపడ్డారు. ఇటీవల తాము చదువుకున్న పాఠశాల పురాతన భవనం మరమ్మత్తులు జరుగుతున్న నేపథ్యంలో. పాఠశాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన అప్నా జడ్పీహెచ్ఎస్ హెల్పర్ అసోసియేషన్ వారికి. మంగళవారం పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా దాత డాక్టర్ ఆళ్ల సైదులు చౌదరి కి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ చెన్నుపాటి కోదండరామయ్య. సభ్యులు గుంటుపల్లి వెంకట అప్పారావు. మక్కెన జవహర్ రాణి.వెల్లంకి శివరామ ప్రసాద్. షేక్ సలీం. కే సాయి ప్రసాద్. తదితరులు దాత డాక్టర్ ఆళ్ళ సైదులు చౌదరికి తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రూరల్ డెవలప్‌మెంట్‌లో తోటకూర గ్రేస్‌కు పీహెచ్‌డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి17, ప్రభాతవార్త:** ఏఎన్‌యులోని రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో తోటకూర గ్రేస్‌కు పీహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేశారు. మైక్రోఫైనాన్స్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ( ఏ కేస్ స్టడీ ఆఫ్ అసిస్ట్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ )అనే అంశంపై ఆచార్య వి.దివ్యతేజోమూర్తి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు తోటకూర గ్రేస్‌కు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు.

# శావల్యాపురం జెడ్పీ స్కూల్‌ను తనిఖీ చేసిన చీఫ్‌విప్ జీవీ

**శావల్యాపురం,మార్చి17,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన శావల్యాపురం గ్రామంలోని జెడ్పీహైస్కూల్‌ను చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు



విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి భోజనం నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థుల మధ్య కూర్చుని కలిసి భోజనం చేసి రుచి,నాణ్యతను స్వయంగా పరీక్షించారు. పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను సందర్శించి బియ్యం,నిత్యావసర సరుకుల నిల్వలను,పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి రాజీ పడకూడదని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను,ఉపాధ్యాయులను ఆదేశించారు.

# టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడును తక్షణమే సస్పెండ్ చేయాలి

## డాక్టర్ గోపిరెడ్డి, కాసు మహేష్

**నరసరావుపేట, మార్చి 17, ప్రభాతవార్త :** మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వీడియోలతో సహా అడ్డంగా దొరికిన బి. ఆర్. నాయుడును ఇంకా టీటీడీ చైర్మన్‌గా కొనసాగించడం సరైనది కాదని, తక్షణమే అతన్ని



సస్పెండ్ చేయాలని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ కార్యకర్తల పట్ల జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం నరసరావుపేట వైసీపీ శ్రేణులు వైసీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డితో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ, తిరుపతి లడ్డు వ్యవహారంలో సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు చేసిన కామెంట్స్ ఇప్పటికే దేశవాప్తంగా ఉన్న ప్రపంచంలో హిందువుల యొక్క మనోభావాలను దెబ్బతీశాయన్నారు. ఇది మరువక ముందే ఇప్పుడు టీటీడీ చైర్మన్‌గా బి.ఆర్.నాయుడు రాసలీల వ్యవహారం తెర మీదకు వచ్చిందన్నారు. ఈ చర్యతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి అన్నారు. ఈ విషయమై మహిళలు ధర్నా చేస్తుంటే వాళ్ల మీద దాడులు చేసి, వాళ్లకు రక్తం వచ్చేలా కొట్టడం చాలా అమానుషమ దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీటీడీ చైర్మనే తనకు ఆ మహిళతో 30 సంవత్సరాల నుంచి పరిచయం ఉందని స్వయంగా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. ఆ మహిళా కూడా ఓపెన్ గానే స్టేట్మెంట్ ఇచ్చిందన్నారు., సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు లేఖలు రాసి పంపించింది వాస్తవ కాదా అని ప్రశ్నించారు. పవిత్రమైన టీటీడీ చైర్మన్‌గా ఉంటూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తిని తొలగించకపోవడం బాధాకరమన్నారు. సీఎం చంద్రబాబు వెంటనే స్పందించి ముందు బి.ఆర్. నాయుడిని ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు., టీటీడీని మొత్తం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీటీడీలో రోజుకో ఇన్సిడెంట్స్ జరుగుతూ, టిడిపి ప్రతిష్టను దిగజారుస్తున్నాయి. డ్రగ్స్ సేవిస్తూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఇంతవరకు అతను రాజీనామా చేయలేదన్నారు. ఒకవైపు కల్తీ పాలతో రాజమండ్రి లో పిల్లలు చనిపోతుంటే, శ్రీకాకుళంలో కల్తీ నీరు తాగి మున్సిపాలిటీలో జనాలు చనిపోతుంటే, ఈ ప్రభుత్వానికి ఏమి పట్టించుకోకుండా, కేవలం అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. బి.ఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా పనికిరాడని, వెంటనే అతన్ని తొలగించాలని వైసీపీ ధర్నా చేస్తూ డిమాండ్ చేస్తున్నామని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాసు మహేష్ రెడ్డి లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాదా సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ

**నరసరావుపేట టౌన్, మార్చి 17, ప్రభాతవార్త :** రంజాన్ మాసంను పురస్కరించుకొని షేక్. దాదా సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ప్రకాష్ నగర్ లోని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు ఈశ్వర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ చైర్మన్ షేక్. మీరావలి స్వగృహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం, షేక్. మీరావలి చేతుల



మీదగా సుమారు 500 మంది పేద ముస్లీం కుటుంబాలకు బియ్యం, పప్పులు, నూనె, నేయి, సేమియా, జీడిపప్పు, కిస్ మిస్, గోధుమ పిండి, పంచదార వంటి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా కోడెల శివరాం, పేద ముస్లీం సోదరి, సోదరుల కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణి చేసినందుకు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మీరావలిని, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ముస్లీం కుటుంబాలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 40 ఏళ్లుగా ముస్లీం సోదరులకు రంజాన్ మాసంలో షేక్. దాదా సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ తరపున పలు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్, షేక్. నజీమా చెప్పారు.

# పన్ను బకాయిల చెల్లింపుపై రాయితీ

## మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ

**గురజాల, మార్చి 17 ప్రభాతవార్త :** ఆస్థి, ఖాళీ స్థల పన్ను బకాయిలు ఈనెలాఖరులోపు ఏకమొత్తంగా చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తూ జీవో జారీ చేసిందని గురజాల మున్సిపల్ కమిషనర్ వైవీఎల్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెలిస్లంచి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికే వడ్డీతో కలిపి పూర్తిగా పన్ను ఏక కాలంలో చెల్లించిన వారికి సదరు వడ్డీలో 50 శాతం రాయితీ రానున్న సంవత్సరానికి పన్నులు జమ చేస్తామన్నారు. బుధవారం నుంచి ట్యాక్స్ కలెక్టన్ కౌంటర్ ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు పనిచేస్తాయన్నారు.

# రెవెన్యూ వసూళ్ల పై విద్యుత్తు సిబ్బందితో సమీక్ష

**మాచర్ల, మార్చి 17 ప్రభాతవార్త:** స్థానిక డివిజన్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఇంజినీరు డా॥ పి.విజయకుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎన్.సింగయ్యల ఆధ్వర్యంలో విద్యుత్తు సిబ్బందితో సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది.



సమావేశంలో విద్యుత్తు రెవెన్యూ వసూళ్లు, ఇతర శాఖలకు సంబంధించిన పనుల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది వినియోగదారులతో మమేకమై వారికి సేవలు అందించడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



# విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తే క్షమించను : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 17 ప్రభాతవార్త:** విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తే క్షమించనని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు అల్పాహారం విషయం ఫిర్యాదు చేశారు. దోస, ఉప్మా లాంటి అల్పాహారం రుచిగా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వార్డెన్‌ను ప్రశ్నిస్తే తింటే తినండి, లేకుంటే లేదని బెదిరిస్తున్నారని తమ గోడును ఎమ్మెల్యే ముందు



పరిసరాలను పరిశీలించారు. వంటశాల వాతావరణం, మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి పరీక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ గదిలో రికార్డులను తనిఖీ చేశారు.

**240 మందికి ఇద్దరే టీచర్లు?**

పాఠశాల మొత్తం 260 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు టీచర్లు మాత్రమే అందుబాటులో ఉండటం, మిగతా టీచర్లు గైర్హాజరవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల డ్యూటీ రికార్డును పరిశీలించి, ఒకేరోజు ఇంతమంది ఎందుకు సెలవులు పెట్టారని ప్రశ్నించారు. ఇంటర్, పది పరీక్షలు జరుగుతున్న వేళ ఇలా సెలవులు పెట్టి బాధ్యతారాహిత్యంగా వ్యహరించడం ఏమిటని నిలదీశారు. టీచర్ల వరుస సెలవులపై జీసీడీఓ రేవతికి ఫోన్ చేసి పరిస్థితిపై ఫిర్యాదు చేశారు.

**అల్పాహారం నాణ్యత పెంచాలి**

వెళ్లబోసుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థులకు అందించే అల్పాహారం నాణ్యతగా ఉండాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మౌలిక సదుపాయాలపై అసంతృప్తి**

240 మందికి రెండు బాత్ రూమ్‌లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మిగతా బాత్‌రూమ్‌ల పరిస్థితి ఏమిటని అక్కడున్న టీచర్లను ప్రశ్నించారు. మిగతావి రిపేర్ చేయించి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఆహారం, వసతి, ఆహ్లాదకర వాతావరణం, క్రమశిక్షణ వంటి వాటిలో ఎలాంటి లోటు లేకుండా చూసుకున్నప్పుడే నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పేటలో పద్మాలయ స్టూడియో అధినేత, టీడీపీ సీనియర్ నేత కోటేశ్వరరావు మృతి

**చిలకలూరిపేట,మార్చి 17, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన పద్మాలయ స్టూడియో అధినేత పైనం కోటేశ్వరరావు మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. గత



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలో పద్మాలయ స్టూడియోను స్థాపించి అనేకమందికి ఫోటోగ్రఫీ రంగంలో శిక్షణ ఇచ్చి, వారి జీవనోపాధికి మూలస్తంభంలా నిలిచారని, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎనలేని సేవ చేశారని, గుర్తు చేశారు. కోటేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేశారు, వారి కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతి తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు పలువురు ప్రముఖులు కోటేశ్వరరావ మృతికి సంతాపం తెలిపారు. కాగా, చార్లెస్ స్కూల్ పక్కన ఉన్న విశ్వబ్రాహ్మణ కాలనీలోని ఆయన స్వగృహం నుండి జరిగిన అంతిమయాత్రలో పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కోటేశ్వరరావుకు టిడిపి శ్రేణుల ఘననివాళి:** పైనం కోటేశ్వరరావు పార్థివ దేహానికి టిడిపి శ్రేణులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ షేక్ కరీముల్లా, నియోజకవర్గం సమనయకర్త మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మధుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లి కోటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట, మార్చి 17 ప్రభావతవార్త :** స్థానిక ప్రకాష్ నగర్‌లోని తిలక్ హైస్కూల్‌ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన



సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే అరవిందబాబు విద్యార్థులకు పాఠాలు బోధించారు. క్లిష్టమైన అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పారు. ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు చదువులో రాణించాలని , వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఏప్రిల్, మే నెలల వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులకు ఎండల తీవ్రతపై అవగాహన కల్పించారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండలో తిరగకుండా ఇంట్లోనే ఉండి చదువుకోవాలని, ఎక్కువగా నీరు, పండ్ల రసాలు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సెలవులను వృథా చేయకుండా సృజనాత్మక పనుల్లో నిమగ్నం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇరువురు తహశీల్దార్లు,వీఆర్వో పై చర్యలు

## పాసు పుస్తకాల జారీలో అక్రమాలు

**గురజాల, మార్చి 17 ప్రభాతవార్త :** మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల జారీలో చోటుచేసుకున్న అక్రమాలపై ఇరువురు తహసీల్దార్లు, ఓ వీఆర్వోపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తహసీల్దార్లుగా పనిచేసిన టి ప్రవీణ్‌కుమార్, జీవీఎస్ ఫణీంద్రకుమార్, వీఆర్వో ఎం కోటేశ్వరరావులకు వార్షిక ఇంక్రిమెంట్లు కోత విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. గొట్టిముక్కలలో వేరొకరి భూములకు సంబంధించిన పాసు పుస్తకాలను రొండి సాంబయ్య, ఆయన కుటుంబసభ్యులకు జారీతోపాటు సర్వే నెం.607/3లోని సుంకే నాగయ్యకు చెందిన పట్టా భూమిని రీజన్సీ ఫ్యాక్టరీకి విక్రయించారన్న ఫిర్యాదులపై అప్పటి జేసీ శ్యామ్ ప్రసాద్ విచారణ చేపట్టి నివేదికనిచ్చారు. దీని ఆధారంగా ఇరువురు తహసీల్దార్లు, వీఆర్వోపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. మూడు వార్షిక ఇంక్రిమెంట్లు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : చీఫ్‌విప్ జీవీ

**శావల్యాపురం,మార్చి17,ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఆయన విస్తృతంగా చర్చించారు. గ్రామ కూడలిలో రైతులతో కలిసి రచ్చబండ నిర్వహించారు. వ్యవసాయానికి అవసరమైన సాగునీరు,ఎరువులు,గిట్టుబాటు ధర వంటి అంశాలపై రైతులతో ముఖాముఖిగా మాట్లాడి తెలియజేశారు. గ్రామంలోని మొక్కజొన్న పంట పొలాలను స్వయంగా



పర్యటించారు. గ్రామంలో గడపగడపకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకం అందుతున్న తీరుపై లబ్ధిదారులతో నేరుగా సందర్శించి,పంట ఎదుగుదల,ప్రస్తుత దిగుబడి పరిస్థితిని పరిశీలించారు. ఆయనతోపాటు నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గం కృషి అభినందనీయం

## -ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ మక్కెన

**వినుకొండ,మార్చి17,ప్రభాతవార్త:** వినుకొండ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం పూర్తయిన సందర్భంగా కౌన్సిల్ హాలు నందు మున్సిపల్ కమీషనర్ శివరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ



ఆంజనేయులు,డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి పాలకవర్గం అందించిన సేవలను జీవీ కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్లు చొరవ చూపారని అభినందించారు. వినుకొండను ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,మౌళిక సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులు కేటాయిస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి వైద్యురాలిగా పట్టా

## తండ్రి కల నెరవేర్చిన కుమార్తె

**చిలకలూరిపేట,మార్చి 17, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ కుమీర్ కుమార్తె ఆయుర్వేద వైద్యురాలిగా పట్టభద్రురాలైన సందర్భంగా పురుషోత్తమ పట్టణంలోని వారి స్వగృహంలో ఆనందోత్సవ వాతావరణం నేలకొంది .ఈ సందర్భంగా అబ్దుల్ కుమీర్ బంధు మిత్రులు స్నేహితులు అభినందనలు తెలియజేశారు.తన కుమార్తె ఆయుర్వేదంలో డిగ్రీ పూర్తి చేసిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు .చిన్ననాటి నుంచి కష్టపడి చదివి అన్ని పరీక్షలు లలో



ఉత్తమ ఫలితాలు సాధించి... వైద్యురాలు అయ్యి అందరి మన్ననలు పొందారు. కుమార్తె ఆయుర్వేద వైద్యురాలుగా పట్టభద్రులైన సందర్భంగా తండ్రి అబ్దుల్ కుమీర్ హర్షం వ్యక్తం చేశారు.

# రైతన్నా మీకోసంవారోత్సవాలు

**నాదెండ్ల,మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి రైతుతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పరచుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'రైతన్నా.. మీకోసం' వారోత్సవాలు



అనే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈ వారోత్సవాల ద్వారా రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక పథకాలను వివరించడం ప్రధాన ఉద్దేశ్యంగా తెలిపారు. ముఖ్యంగా పి.ఎం. కిసాన్ సమ్మాన్ నిధి 22వ విడత నిధుల విడుదల, అన్నదాత సుఖీభవ పథకం కింద 3వ విడత పెట్టుబడి సాయం పంపిణీ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో ప్రతి అన్నదాతకు చేరువ చేయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యంగా తెలిపారు. వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను ప్రతి రైతుకూ చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనుసరిస్తున్న 'పంచసూత్రాలు' పై కూడా అవగాహన కల్పించబడుతుంది.

**పంచసూత్రాలు :** నీటి భద్రత, డిమాండ్ ఆధారిత సాగు, సాంకేతిక వ్యవసాయ వినియోగం, ఆహార శుద్ధి పరిశ్రమల విస్తరణ.

**రైతులకు ఆర్థిక సాయం:**

ఈసందర్భంగా నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ప్రతి ..రైతు ఇంటికి వెళ్లి పై విషయాలను రైతులకు తెలియజేశారు.

# గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

## ఎండీ అరుణ్ బాబును కలిసిన ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట, మార్చ్ 17 ప్రభాతవార్త ::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. అరుణ్ బాబును మంగళవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న గృహ నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే చదలవాడ కోరారు. లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని కోరారు.అలాగే నిర్మాణ సామగ్రి అందుబాటు, భూముల సమస్యలు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్‌డీ అరుణ్ బాబు ప్రభుత్వం నిర్ణయాల ప్రకారం పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను



ప్రాధాన్యంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పల్నాడు ప్రాంతంతో అరుణ్ బాబుకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, అభివృద్ధికి ఖచ్చితంగా సహకరిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండారుపల్లి విశ్వేశ్వరరావు ఉన్నారు.

# నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

## డిపో మేనేజర్ కోటేశ్వరనాయక్

**పిడుగురాళ్ల, మార్చి 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ కోటేశ్వరనాయక్ తెలిపారు. సాయంత్రం 4 గంటలకు గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో వద్ద ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ పథకంలో భాగంగా దివ్యాంగులు సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, ఆల్ట్రా, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించనున్నట్లు తెలిపారు. నాన్ స్టాప్ ఎక్స్‌ప్రెస్, అంతరాష్ట్ర సర్వీసులలో 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ సర్వీసులో కూడా ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు.

## రైతుల కోసం రైతన్న మీ కోసం



**నిజాంపట్నం, మార్చి 17, ప్రభాతవార్త:** రైతుల కోసం ప్రభుత్వం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఎట చుక్కా విజయరాజు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులను కలిసి ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న పథకాల గురించి వివరించారు ఇంటింటికి వెళ్ళి ఎపిఐఎంఎస్ యాప్ డౌన్లోడ్ చేశారు. ఈ యాప్ ద్వారా పంటను ఆశించే చీడపీడలు, వాతావరణ ఆధారిత పంటలసాగు, మార్కెటింగ్ వంటి అనేక విషయాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వీఎఎ అజయ్‌గోపి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం

**నిజాంపట్నం, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు ఎంపిటిసిలకు, వార్డు సభ్యులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిటిసిలకు, వార్డు సభ్యులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం ఎంపిటిసిలకు, వార్డు సభ్యులకు కొన్ని హక్కులు, బాధ్యతలు కల్పించిందని వాటిని తెలుసుకుని, ఉపయోగించుకుని వారి ప్రాంతాలలో అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌డబ్ల్యుఎస్ ఎంపిడిఓ శివకుమార్, ఎపిఎం మస్తాన్‌రావు, కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, సర్పంచ్ పోలేరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ హితంగా పర్యాటక రంగం అభివృద్ధి

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తి పలకాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, మార్చి 17, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాలోని తీర ప్రాంత రిసార్టులకు పారిశుధ్య ప్రమాణాల ఆధారంగా ఖీస్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్‌ఖీ



ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తీర ప్రాంత మండలాల అధికారులు, రిసార్ట్స్ యజమానులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ క్రమంలో పర్యావరణానికి హాని కలగకుండా పారిశుధ్య వ్యవస్థలను పటిష్టం చేయడమే ఈ రేటింగ్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలే లక్ష్యంగాసూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం వంటి బీచ్ ప్రాంతాలను పర్యాటకంగా మరింత తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని 57 రిసార్టులు కచ్చితంగా పర్యావరణ నియమాలను పాటించాలని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించి, వ్యర్థాల నిర్మూలనకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. హోటళ్లు, రిసార్టుల నుంచి వచ్చే మురుగునీరు పర్యావరణానికి నష్టం కలిగించకుండా శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేయాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో బహిరంగ మల, మూత్ర విసర్జనను పూర్తిగా అరికట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాపట్ల జిల్లా 10వ స్థానంలో ఉందని, కొన్ని విభాగాల్లో 5వ స్థానంలో నిలిచిందని కలెక్టర్ గుర్తుచేశారు. గ్రీన్ లీఫ్ రేటింగ్ వల్ల రిసార్టుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ పెరుగుతుందని, దీనివల్ల పర్యాటకులకు మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే జిల్లాలో ఆర్థిక వనరులు పెరగడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డి ఎల్ డి వోలు, వివిధ శాఖల అధికారులు మరియు రిసార్ట్స్ యజమానులు పాల్గొన్నారు

## గ్యాస్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం ధర్నా

రేపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:గ్యాస్ కొరతను నియంత్రించి పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రేపల్లె నెహ్రూ విగ్రహం సెంటరులో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ గ్యాస్ బుక్ చేసిన వెంటనే డెలివరీ ఇవ్వాలని కోరారు. యుద్ధం ప్రభావం వలన సాధారణ ప్రజలు ఇబ్బందిపడేలా గ్యాస్ ధరలను పెంచడం విచారకరమన్నారు. గృహావసరాల గ్యాస్ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.115 పెంచడం శోచనీయమన్నారు. గ్యాస్ దొరకని కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మణిలాల్ చెప్పారు. ఎటువంటి ఇబ్బంది లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించడం సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలు బ్లాక్ మార్కెట్‌లో వందలాది రూపాయలు చెల్లించి గ్యాస్ సిలిండరు కొనుగోలు చేయాల్సిన విషమపరిస్థితి ఏర్పడిందని మణిలాల్ ఆందోళన వ్యక్తం చేశారు. కమర్షియల్ సిలిండర్ కొరత వలన చిరువ్యాపారాలు మూతపడ్డాయన్నారు. ఆహార ఉత్పత్తులు, వ్యవసాయ సంబంధిత ఉత్పత్తుల ధరలు పెరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.గోపి.కె.ఆశీర్వాదం, వై.కిషోర్, కె.రమేష్, సిహెచ్.ప్రకాష్, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 3 నెలల్లో 1.61 కోట్ల విలువైన 806 మొబైల్‌ల రికవరీ

### బాధితులకు స్వయంగా ఫోన్లను అందజేసిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**బాపట్ల, మార్చి 17, ప్రభాతవార్త:** "మీ మొబైల్ పోయిందా? ఆందోళన వద్దు.. బాపట్ల పోలీసులు ఉన్నారు" అనే భరోసా జిల్లాలో నిజమవుతోంది. పోగొట్టుకున్న ప్రతి ఫోన్‌ను బాధితుడికి చేర్చడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు స్వయంగా అందజేశారు.

**నెల రోజుల్లోనే 201 ఫోన్ల రికవరీ**

గడిచిన ఫిబ్రవరి నెలలో జిల్లా ఐటీ కోర్ బృందం, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేసి సుమారు 40 లక్షల 20 వేల రూపాయల విలువైన 201 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. వీటిని ఎస్పీ బాధితులకు అందజేయడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత మూడు నెలల కాలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఏకంగా 161.20 లక్షల (1.61 కోట్లు) విలువైన 806 ఫోన్లను రికవరీ చేయటం జరిగిందన్నారు.

గతంలో మొబైల్ రికవరీ శాతం కేవలం 30 ఉండగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి దానిని 60 శాతానికి పెంచామన్నారు. భవిష్యత్తులో 100 శాతం రికవరీయే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెలా "మొబైల్ రికవరీ మేళా" నిర్వహించి బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్కువ ధరకే వస్తున్నాయని బిల్లులు లేని సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొని ఇబ్బందుల్లో పడకండి. అనుమానాస్పద ఫోన్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పి.జగదీష్ నాయక్, ఎండి.మోయిన్, ఏ.శ్రీనివాసరావు, ఐటీ కోర్ మరియు సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తమ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు జిల్లా పోలీసులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపా ఫ్లెక్సీల తొలగింపు పై మున్సిపల్‌శాఖ స్పందించాలి : మాజీ మంత్రి మేరుగ నాగార్జున

**రేపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:** వైకాపా ఫ్లెక్సీలను తొలగించినదెవరో నిగ్గు తేల్చాల్సిన బాధ్యత మున్సిపల్ శాఖపై ఉందని మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైకాపా అధ్యక్షుడు మేరుగ నాగార్జున చెప్పారు. మంగళవారం ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి స్వాగత ఏర్పాట్లలో భాగంగా రేపల్లె పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే 24 గంటలు గడవక ముందే వాటిని ఎందుకు తొలగించారని అడిగేందుకు మున్సిపల్ కార్యాలయం వద్దకు వెళ్ళగా కమిషనర్ లేరని ఏ ఒక్క బాధ్యతాయుతమైన అధికారి స్పందించని కారణంగానే నిరసన ధర్నా కార్యక్రమం రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ నేతృత్వంలో జరిగిందని తెలిపారు. ఫ్లెక్సీల వలన, ఫ్లెక్సీలలోని ఫోటోలు వలన ఏ ఇబ్బంది ఉందో తేటతెల్లం చేస్తే బావుండేదన్నారు. రోడ్డుపై బైఠాయించి బాధతో కూడిన భావనను వ్యక్తం చేస్తే మహిళా నాయకులని చూడకుండా వైకాపా నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి 26 మందిపై పోలీస్ కేసులు నమోదు చేయడం చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎటుపోతుందని ఆయన ప్రశ్నించారు. ఎటువంటి గొడవలు జరగపోయినా ఏ పార్టీ నాయకుల పట్ల కర్కసంగా మాట్లాడకపోయినా పోలీసుల చర్యలు విచారకరమన్నారు. ఈ వ్యవహారంపై బాపట్ల జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్ళినట్లు నాగార్జున వెల్లడించారు. ప్రజలను కాపాడాల్సిన పోలీస్ వ్యవస్థ ఒక వర్గానికే కొమ్ముకాస్తూ కేసులతో భయపెట్టడం సరికాదన్నారు. వైకాపా అధినేత జగన్మోహనరెడ్డి, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ ఉన్నంత వరకు పార్టీ కార్యకర్తలకు అండదండలు లభిస్తాయని పోలీసుల తీరుకు భయపడాల్సిన పన్లేదని నాగార్జున చెప్పారు. ఎలాంటి అక్రమ కేసులు పెట్టినా అధైర్యపడొద్దని న్యాయశాఖ పరంగా పోరాడదామని వైకాపా కార్యకర్తలు, మహిళా నేతలకు ఆయన భరోసా కల్పించారు. ఇరువురిపై రౌడీషీట్లు ప్రారంభించడం శోచనీయమన్నారు. వీరు ఏ తప్పు చేశారని ఆయన ప్రశ్నించారు. వైకాపా వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గంలో కూటమి పార్టీలకు చెందిన ఫ్లెక్సీల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఒక్క రూపాయి చలానా కూడా జమకాకుండా 2 సంవత్సరాల నుంచి ఉంటున్నాయంటే ప్రభుత్వ అదాయానికి ఏ విధంగా గండిపడుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇంకా సంక్రాంతి, కోడిపందాలు, పేకాటల ఫ్లెక్సీలు అలాగే ఉంటే ఇంకా రాని ఉగాది ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయన్నారు. వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ స్వాగత ఏర్పాట్లకు సంబంధించిన ఫ్లెక్సీలను మరుసటి రోజు ఉదయం 5 గంటలకే తొలగించేస్తారా అని ప్రశ్నించారు. బిసి గౌడ సామాజిక వర్గానికి చెందిన జోగి రమేష్ మీద దాడి చేసిన సంఘటనను అశోక్‌బాబు గుర్తు చేశారు. 2 సంవత్సరాలపాటు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త గౌడసామాజిక వర్గానికి చెందినప్పటికీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనివ్వలేదన్నారు. కూటమి పార్టీలో లేని గౌడసామాజిక వర్గం వేరే పార్టీలో ఉంటే వారిని చిదిమివేస్తారా, మీ పార్టీలో ఉండి బానిసలుగా కొనసాగాలా అని అశోక్‌బాబు ప్రశ్నించారు. నేనే ఇక్కడ రాజు, నా ఆటలే ఇక్కడ సాగాలనా, ఒక్కసారి ఆలోచించుకోండి.. మీ అన్న స్ట్రోక్ తగిలింది, ఎక్కడో పేకాటలు ఆడిస్తున్నాడు, ఇక్కడ ఉండే సిఐ రౌడీయిజం చేస్తున్నాడని, ఆ సిఐ తీరు కారణంగా మంత్రిగా మీకు, ప్రభుత్వానికి చాలా ఇబ్బంది జరుగుతుందని గమనించాలని అశోక్‌కుమార్ హితవు పలికారు. కూటమి నేతలను దృష్టిలో ఉంచుకుని మీరు ఫ్లెక్సీలలో నవ్వుతుంటారని సిఐ మాత్రం నవ్వుల పాల్జేస్తున్నాడని ఆయన వ్యాఖ్యానించారు. వెటకారంగా మీకు చేతనైతే ఫ్లెక్సీలు చించండని రెచ్చగొట్టే ధోరణితో సిఐ వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. ప్రశ్నిస్తే రౌడీయిజం చేస్తున్నారని అంటున్న నేపథ్యంలో రేపల్లె ప్రాంత ప్రజలకు ఒక్కటే చెబుతున్నానని మీ ఇళ్ళల్లోకి వచ్చి కూటమి నాయకులు, మంత్రి అన్న, ఇక్కడ ఉండేటువంటి దుర్మార్గపు రౌడీ సిఐ కొట్టిపోతారని వరికూటి అశోక్‌బాబు తీవ్రమైన ఆరోపణలు చేశారు. రేపల్లె సిఐ వైకాపా మహిళ చీర పైట లాగడం క్షమించరానిదన్నారు. అక్రమ కేసులు నమోదు చేసి వారానికోసారి పోలీస్ స్టేషన్‌కు రావాలని సిఐ పేర్కొనటం ఏ చట్టంలో ఉందని ఆయన ప్రశ్నించారు. వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ మాట్లాడుతూ రేపల్లె సిఐ ప్రజల పక్షానో లేక కూటమి పక్షానో అర్థంకావడంలేదన్నారు. నిష్పక్షపాతంగా విధులను నిర్వహించకుంటే ఎప్పటికైనా మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. రేపల్లె మున్సిపల్ కార్యాలయం ఎదుట మూడున్నర గంటల సేపు ఫ్లెక్సీల తొలగింపు వ్యవహారంపై మున్సిపల్ అధికారుల సమాధానం కోసం దీక్ష నిర్వహించాల్సి వచ్చిందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు యార్లగడ్డ మదన్‌మోహన్, చిత్రాల ఒబేదు, బొర్రా శ్రీనివాసరావు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా అధికారి పై వీఆర్వో బూతుల పురాణం

## బాపట్ల మండలంలో ఉద్రిక్తత!

**బాపట్ల, మార్చి 17,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో భాగంగా ఫోన్ చేసిన ఒక మహిళా పంచాయతీ అభివృద్ధి అధికారి పట్ల వెదుళ్ళపల్లి వీఆర్వో దేగల సత్యనారాయణ అత్యంత అభ్యంతరకరంగా, దుర్భాషలాడుతూ ప్రవర్తించిన



తీరు ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశమైంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, తోటి మహిళా అధికారి అని కూడా చూడకుండా నోటికొచ్చినట్లు బూతులు తిట్టడంపై పంచాయతీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అసలేం జరిగిందంటే..?**

రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీన ఓటర్ల జాబితాలో డోర్ నెంబర్ల సవరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగా వెదుళ్ళపల్లి బూత్ నెంబర్ 37 బీఎల్వోగా ఉన్న వీఆర్వో దేగల సత్యనారాయణకు స్థానిక పీడీఓ ఫోన్ చేశారు. విధులకు సంబంధించి సమాచారం అందిస్తుండగా, సత్యనారాయణ ఒక్కసారిగా నిప్పులు చెరిగారు. "ఈ ఓటర్ లిస్టుతో మాకు సంబంధం లేదు.. మేము తహసీల్దార్ ఆదేశాలనే పాటిస్తాం.. అసలు మాకు పని చెప్పడానికి నువ్వెవరు?" అంటూ సదరు మహిళా అధికారిని అసభ్య పదజాలంతో దూషించారు. అంతటితో ఆగకుండా.. "మీ డిప్యూటీ ఎంపీడీవో, ఎంపీడీవోలు ఏం పీక్కుంటారో పీక్కోమనండి" అంటూ అత్యుత్సాహం ప్రదర్శించినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వో అహంకారపూరిత ప్రవర్తనను నిరసిస్తూ మంగళవారం బాపట్ల మండలంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులంతా ఏకమయ్యారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ విధులను అడ్డుకోవడమే కాకుండా, మహిళా అధికారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన సత్యనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

**ఉద్యమానికి సిద్ధం: పీడీఓల సంఘం తీర్మానం**

ఈ ఘటనపై బాపట్ల మండల పీడీఓల సంఘం అత్యవసరంగా సమావేశమై కీలక తీర్మానం చేసింది. సదరు వీఆర్వోపై వెంటనే శాఖాపరమైన విచారణ జరిపించాలి. క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాఖాపరమైన క్రమశిక్షణ పాటించకుండా, ఉన్నతాధికారులను సైతం లక్ష్యపెట్టని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు డి. దుర్గ దొరబాబు. బాపట్ల మండలం పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా.

## గ్రామాభివృద్ధికి నిధులు ఎంతో అవసరం

**నిజాంపట్నం, మార్చి 17, ప్రభాతవార్త:** గ్రామాలలోని ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనకు నిధులు ఎంతో అవసరమని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తపాలెంలో ఇంటి పన్ను



చెల్లించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి గృహ యజమానులను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి దీపాలు, రహదారుల నిర్మాణానికి నిధులు వినియోగిస్తారని ఆమె తెలియజేశారు. పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధికి నిధులు సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ కుమారస్వామి, కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, సుధాకర్, నాగుల్ మీరా, నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**రేపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణ ఆదర్శవేదిక ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పేటేరు మసీదు వద్ద పవిత్ర రంజాన్ మాసం ఉపవాసంతో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేపల్లె పట్టణ ఆదర్శవేదిక కార్యదర్శి వై.కిషోర్ బాబు మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాల వారు కలిసిమెలిసి సామ రస్యంతో వ్యవహరించు కోవడంఅభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ, అహ్మద్ ఆలీ, షేక్ రసూల్, కన్నా నటరాజ్, కె.ఆనంద రావు, కె.వెంకటేశ్వరరావు ,బి.వి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



## పథకాల సాయంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయండి

**బాపట్ల, మార్చి 17. ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల ఆర్థిక సహాయాన్ని అందిపుచ్చుకుని, లబ్ధిదారులు తమ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీసీ హాల్ నుంచి గృహ నిర్మాణం, ఆస్తి పన్ను వసూలు, యూనిఫైడ్ సర్వే తదితర అంశాలపై ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం స్థలంతో పాటు పట్టా మంజూరు చేసింది. లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా అందే సాయాన్ని వాడుకుని ఇళ్లను పూర్తి చేయాలన్నారు. అదనపు ఆర్థిక సాయం: గృహ నిర్మాణంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 30 వేల ఆర్థిక సహాయం అందుతుందని, అలాగే డ్వాక్రా సంఘాల ద్వారా కూడా రుణాలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారుల బాధ్యత: లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా గృహ నిర్మాణ సంస్థ ఈఈలు, ఏఈలు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పన్నుల వసూలు: జిల్లాలో ఆస్తి, ఇంటి పన్నుల వసూలులో వేగం పెంచాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పన్ను వసూళ్లపై జిల్లా పంచాయతీ అధికారి ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. యూనిఫైడ్ సర్వే: జిల్లాలో జరుగుతున్న యూనిఫైడ్ సర్వేను నిర్దేశించిన గడువులోగా, ఎటువంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎల్. ప్రభాకరరావు, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు, ఈఈలు, డీఈలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఐఎల్ఎ కన్వీనర్ శాంతకుమార్ విజయంపై న్యాయవాదుల హర్షం

**రేపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐఎల్ఎ) రాష్ట్ర కన్వీనర్‌గా గొర్రెముచ్చు శాంతకుమార్ విజయం సాధించడం హర్షణీయమని సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు అన్నారు. మంగళవారం రేపల్లెలోని న్యాయస్థానాల ప్రాంగణంలో న్యాయవాదులకు స్వీట్లు, శీతలపానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం జరిగిన అనేక పోరాటాలలో శాంతకుమార్ కీలకపాత్ర పోషించడం గర్వకారణమన్నారు. అంబేద్కర్ పూలే ఆలోచన విధానంతో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్‌ను స్థాపించి రాష్ట్రంలోని న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేయడం అభినందనీయమన్నారు. శాంతకుమార్ విజయంతో ఎపి బార్ కౌన్సిల్‌లో ప్రశ్నించే గొంతుకను తమ ప్రతినిధిగా రాష్ట్రంలోని న్యాయవాదులు ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించడం సంతృప్తికరమని సాంబశివరావు వివరించారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ తరఫున న్యాయవాదుల సమస్యలతో పాటు సమాజంలో బహుజన వర్గాలు అనుభవిస్తున్న సమస్యలపై పోరాడేందుకు శాంతకుమార్ గెలుపు స్ఫూర్తిదాయకమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది కర్రా ఐజక్, న్యాయవాదులు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, కంచర్ల రవికుమార్, పెద్దపల్లి జాన్ హనోక్, దోవా రమేష్‌రాంజీ, వై.గోపిరాజు, మునిపల్లి సుబ్బయ్య, గుంటూరు విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



## రేపల్లె ఆర్డీవోగా శ్రీదేవి

**రేపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:** రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయం అధికారిగా బి.శ్రీదేవిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. కృష్ణా జిల్లా కెఆర్‌సిపిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులను నిర్వర్తిస్తున్న బి.శ్రీదేవిని రేపల్లె ఆర్డీవోగా నియమిస్తూ బదిలీ చేశారు. రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి బదిలీ కావడం, ఇన్‌ఛార్జి ఆర్డీవోగా బాపట్ల ఆర్డీవో గ్లోరియా ఇప్పటి వరకు విధులను నిర్వహించారు. ఈ నేపథ్యంలో రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి పూర్తిస్థాయి ఆర్డీవో నియమితులయ్యారు.

## ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

**రేపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజల ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా కాపాడాల్సిన బాధ్యత అగ్నిమాపక సిబ్బందిపై ఉందని రేపల్లె అగ్నిమాపక శాఖ అధికారి వై.వెంకటేశ్వరరావు



అన్నారు. మంగళవారం మండలంలోని పెనుమూడి కృష్ణా రైట్ కెనాల్‌లో బేసిక్ స్విమ్మింగ్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె అగ్నిమాపక శాఖ సిబ్బందికి ట్రైనర్ బొలగాని శ్రీనివాసరావు పూర్తి స్థాయి శిక్షణనిచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రరెడ్డి, సుబ్బారావు, జనార్ధన్, పవన్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అపరాల్లో ఉత్పాదకత పెంచి రైతులు అధిక ఆదాయం పొందాలి

**నగరం, మార్చి 17, ప్రభాతవార్త:**

అపరాల్లో ఉత్పాదకత పెంచి రైతులకు అధిక ఆదాయం పొందాలని నగరం మండలం వ్యవసాయ అధికారి వి. రమేష్ బాబు అన్నారు.



మంగళవారం ఈదుపల్లి గ్రామంలో మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ అపరాల్లో స్వయం సమృద్ధి కొరకు రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అపరాల్లో దిగుబడులు తగ్గుతున్నాయని వాటి ఉత్పాదికత పెంచడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ ఫర్ ఆత్మనిర్భారత కార్యక్రమం ప్రతి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఎక్కువ శాతం అపరాల పంటల దిగుబడి తక్కువ మోతాదులో ఉన్నందువల్ల మన దేశం ఇతర దేశాల మీద ఆధారపడి దిగుమతి చేసుకుంటుందన్నారు. అపరాల పంటలు దిగుబడి పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగ శ్రీనివాసరావు ,వీఏఏ సరిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

**నగరం, మార్చి 17, ప్రభాతవార్త:** గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డు మెంబర్స్, పంచాయతీ అభివృద్ధి అధికారులతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నార్డ్ అధికారి దాసరి ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ నిర్దేశించుకుని వాటి అభివృద్ధి కోసం పాటుపడాలని తెలియజేశారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనివాసరావు, ఆబిద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు సామాజిక సేవాకర్తలుగా ఎదగాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి17, ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రపంచంలో సోషల్ వర్కర్స్ ఆవశ్యకత ఎంతో అవసరమని సోషల్‌సైన్స్ డీన్, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు అన్నారు. ఏఎన్‌యులోని




సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ సోషల్‌వర్క్ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభాగాధితి ఆచార్య ఎం.త్రిమూర్తిరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న సోషల్ వర్క్ సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనుమరుగౌతున్న మానవ విలువలను కాపాడుకోవాలంటే ప్రతీ ఒక్కరు సామాజిక సేవా కర్తలుగా మారాలని సూచించారు. ఆచార్య ఎం.త్రిమూర్తిరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సామాజిక సేవ ప్రాముఖ్యతను వివరించి ఈ ఏడాది కో బిల్డింగ్ హోప్ అండ్ హార్మనీ– ఎ హరాంబి కాల్ టు యునైట్ ఏ డివైడెడ్ సొసైటీ అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. మాజీ ఈసీ మెంబర్, సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్ మాట్లాడుతూ విద్య ద్వారా సామాజిక సేవ, మానవ విలువలు బోధించాలన్నారు. మరొక ప్రొఫెసర్ ఆచార్య ధనలక్ష్మీ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి సామాజిక సేవలో భాగస్వాములుగా నిలవాలన్నారు. అతిధి అధ్యాపకులు డాక్టర్ పైడి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ఉద్రిక్త పరిస్థితుల్లో సామాజిక కార్యకర్తల బాధ్యతలను వివరించారు. డాక్టర్ ఎస్.రాజశేఖర్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ సోషల్ వర్క్ ఆవిర్భావాన్ని వివరించారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

## -రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సుధాకర్

**తాడేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటటంతోపాటు వాటిని సంరక్షించాలని ఏపి రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ విద్యార్థులకు సూచించారు. దుగ్గిరాల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి గ్రామాభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో వాలంటీర్ల సేవలను అభినందించారు. అనంతరం నూతక్కి, మెల్లంపూడి గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక శిబిరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ జె.మోహనరావు, డాక్టర్ ఎన్.ప్రవీణ, డాక్టర్ జి.ఆంజనేయులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను ఆయా విభాగాధిపతులు డాక్టర్ టి.పవన్‌కుమార్, డాక్టర్ ఎ.వి.ప్రవీణ్ కృష్ణ, డాక్టర్ కె.అమరేంద్ర, డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కెఎల్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్‌పై అవగాహన సదస్సు

**తాడేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీకి చెందిన కెఎల్ బిజినెస్ స్కూల్ ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో ఏంబిఏ, బిబిఏ విద్యార్థుల కోసం మంగళవారం క్యాంపస్





రిక్రూట్‌మెంట్ పై అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు క్యాంపస్ నియామక ప్రక్రియల్లో మెరుగైన ప్రతిభ కనబరచడానికి అవసరమైన నైపుణ్యాలపైన అవగాహన పొందేలా చేయడం ప్రధాన లక్ష్యమని ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్‌బాబు అన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న బ్లాక్‌బక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్దంగా ఉండడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్ధ్యం మరియు అనుకూలత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమకు అనుగుణమైన శిక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం చివరలో ప్రశ్నోత్తర సమావేశం నిర్వహించి, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొ విసి చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్‌బాబు, ఎంబిఏ, బిబిఏ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్‌కు పదేళ్ళ జైలు శిక్ష

**గుంటూరు లీగల్, మార్చి 17, ప్రభాతవార్త :** మూడో తరగతి చదువుతున్న ఎనిమిదేళ్ళ బాలికపై అత్యాచారానికి యత్నించిన పోలీసు కానిస్టేబుల్‌కు పదేళ్ళ జైలు శిక్ష, 7000రూపాయలు జరిమానా విధిస్తూ గుంటూరు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ పర్వీన్ సుల్తానా బేగం మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఏపిఎస్పీ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేసే దుగ్గెపోగు పెద్దన్న(57) మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్యాంపు రోడ్డులో ఓ ఇంట్లో అద్దెకి ఉంటున్నాడు. అదే ఇంట్లో మరో పోర్షన్‌లో అద్దెకు ఉండే బాధిత కుటుంబంతో పెద్దన్న పరిచయం పెంచుకున్నాడు. బాధిత బాలికకు తండ్రి మరణించగా తల్లి సోదరుడితో కలసి ఉంటుంది. ఎనిమిదేళ్ళ వయస్సు గల బాలిక మూడో తరగతి చదువుతోంది. ఇలా ఉండగా బాలిక తల్లి లేని సమయం చూసిన పెద్దన్న 2021జూలై 26వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో తినుబండాలు ఇస్తానని, తన ఇంటిలోనికి పిలిచి తలుపులు మూసి అత్యాచారానికి యత్నించాడు. దిశ మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ కె.సిహెచ్ రామారావు దర్యాప్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.దుర్గాప్రసాద్ నిందితుడిపై నేరం రుజువు చేయడంతో పదేళ్ళ కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సుల్తానా బేగం తీర్పు చెప్పారు.

# ప్రసిద్ధ రంగస్థల సినీనటులు, దర్శకులు నాయుడు గోపికు ఘన సన్మానం

గుంటూరు కల్చరల్, మార్చి 17, ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని గీతాకేఫ్‌లో ప్రముఖ నటులు ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో గురువైన నాయుడు గోపి జన్మదినం సందర్భంగా కళాకారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తుర్లపాటి రాధాకృష్ణమూర్తి, బాపారావు, శేషాచార్యులు, కావూరి సత్యనారాయణ, జవ్వాది వెంకట్రావ్, పోపూరి శివరామకృష్ణ, వీరేళ్ళ శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొని తొలుత జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నటప్రస్థానంలో నాయుడు గోపి కి తిరుగులేదని, అనేక అవార్డులు సాధించిన గోపిగారు నా గురువుగారు అవ్వడం తన అదృష్టమన్నారు. తుర్లపాటి రాధాకృష్ణమూర్తి కి కళారత్న అవార్డు అందిస్తున్నట్లు వారికి సమాచారం అందిందని తెలిసి కళాకారులు అభినందించారు.



# పెదనందిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన డిఐఓ

**పెదనందిపాడు మార్చి 17 (ప్రభాతవార్త) :** పెదనందిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొద్ది రోజుల నుండి బాలికలకు నిర్వహిస్తున్న హెచ్. పి.వి. టీకా కార్యక్రమాన్ని




మంగళవారం. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్. అమర్తలూరి శ్రావణ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన కార్యక్రమం. 14 సంవత్సరాల వయసు నిండిన బాలికలకు, భవిష్యత్తు లో గర్భాశయ ముఖ క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా ను మండలం లోని అన్ని గ్రామాల్లో ఉన్న అర్హులైన బాలికలకు వేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు పీహెచ్ సి లో ఉదయం 9.00 గంటల నుండి 4.00 గంటల వరకు ప్రొసీజర్ ప్రకారం జరుగుచున్న విధానం గురించి గమనించారు. ఈరోజు గోగులమూడి. పుసులూరు గ్రామాల నుండి వచ్చిన బాలికల హెచ్. పి. వి టీకా లు వేయుట జరిగింది. వాక్సిన్ వేయించుకొ నిన బాలికలకు జిల్లా అధికారి చేతుల మీదుగా వారికి ఈ వ్యాక్సిన్ సర్టిఫికెట్ అందజేశారు. పెదనందిపాడు పీహెచ్ సి లో జరుగుచున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమా ల లో సాధించిన ప్రగతి గురించి స్థానిక పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఎస్ నందకుమార్ మరియు సిబ్బంది తో సమీక్ష జరిపారు. ఈ సమీక్ష సమావేశం లో డాక్టర్ బి ప్రియంవద, సి హెచ్ ఓ ప్రసాద స్వామి, సిబ్బందిచెన్నయ్య, అరుంధతి, స్టాఫ్ నర్స్ భారతి, పావని, సుజాత మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్థి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీ : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆస్థి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీనిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఆస్థి పన్ను బకాయిదారులందరూ ఏక మొత్తంలో ఆస్థి పన్ను, వడ్డీ చెల్లిస్తే వడ్డీపై 50 శాతం రాయితీని పొందచ్చున్నారు. ఈ అవకాశం మార్చి 31,2026 వరకు మాత్రమే వర్తిస్తుందని, ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం మార్చి 31 వరకు నగరంలోని క్యాష్ కౌంటర్లు అన్ని ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తాయన్నారు. పన్ను చెల్లింపులకు విజయవాడ నగర పరిధిలోని అన్ని క్యాష్ కౌంటర్లలోనూ, దగ్గర లోని సచివాలయాల్లోను, ఆన్‌లైన్‌లో కూడా చెల్లించవచ్చని తెలిపారు.




# భార్య పై హత్యాయత్నానికి పాల్పడిన భర్తకు శిక్ష

**నరసరావుపేట క్రైమ్ , మార్చి 17 ప్రభాతవార్త :** భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడి నేరం రుజువవడంతో, స్థానిక అదనపు సహాయ సెషన్స్ న్యాయమూర్తి నక్క లావణ్య గారు మంగళవారం తీర్పు వెలువరించారు. వివిధ నేరాల కింద నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం, నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామానికి చెందిన అనూషకు అదే గ్రామానికి చెందిన యామర్తి ఎలీషా బాబుతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం కలిగిన తర్వాత దాంపత్య జీవితంలో విభేదాలు తలెత్తాయి. దీంతో బాధితురాలు పోలీస్ కేసు నమోదు చేయగా, అనంతరం కోర్టులో రాజీ పడినప్పటికీ ఇద్దరూ వేరుగా నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో, 2022 జూలై 18న ఉదయం సుమారు 6 గంటల సమయంలో అనూష తన బడ్డీ బంకు వద్ద షాప్ తెరవడానికి వెళ్లినప్పుడు, ఆమె భర్త ఎలీషా బాబు పెట్రోల్ తీసుకువచ్చి ఆమెపై పోసి నిప్పంటించాడు. విచారణలో నిందితుడి నేరం రుజువవడంతో, వరకట్న వేధింపుల కేసులో ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా, అలాగే హత్యాయత్నం కేసులో ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. రెండు శిక్షలను ఏకకాలంలో అనుభవించాల్సిందిగా కోర్టు ఆదేశించింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నరసరావుపేట క్రైమ్, మార్చి 17 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన రావిపాడు గ్రామ శివారులో చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై చల్లా కిషోర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బెల్లంకొండ కు చెందిన ఎలగాల భార్గవ కృష్ణ (26) నరసరావుపేట వైపు నుండి నకరికల్లు వెళ్తున్న క్రమంలో రా విపాడు గ్రామ శివారు వచ్చేసరికి ఆగి ఉన్న లారీని ఢీకొట్టగా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా భార్గవ్ కృష్ణ తాళ్లూరి ఆగ్రో కెమికల్స్ నందు పల్నాడు జిల్లాలో సేల్స్ మేనేజర్ గా పనిచేస్తూ ఉంటాడు. తండ్రి హనుమంతరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్రిటెక్ వ్యవసాయ పరిజాజీనంపై అవగాహన

**పెదకూరపాడు, మార్చి 17 ప్రభాతవార్త :** రైతన్న నీకోసం వారోత్సవాల్లో భాగంగా మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య రైతుల ఇంటికి వెళ్లి కరపత్రాలు అందించారు. నీటి సౌకర్యము ఆధారంగా పంట సాగు చేస్తున్న రైతులకు అగ్రిటెక్ వ్యవసాయ పరిజ్ఞానాన్ని వాడుకుంటూ విధానాల గురించి వివరించారు. రైతన్నకు ప్రభుత్వం అందించే చేయూత సంక్షేమ పథకాల గురించి కనీస మద్దతు ధర పంట కొనుగోలు చేయుట రాయితీపై డ్రిప్ స్ప్రిం క్లాస్ రాయితీ సరఫరా నీటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గల్లా బాబురావు ఏవో కృష్ణయ్య రైతులు పాల్గొన్నారు.



# మాట ఇచ్చారు.. మరుసటి రోజే నెరవేర్చారు..

**పెదకూరపాడు, మార్చి 17 ప్రభాతవార్త :** రంజాన్ పండుగను పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు ఇఫ్తార్ విందులో ఇమామ్, మోజ్ ల కు వేతనాలు పెంచుతామని మాట ఇచ్చి మరుసటిరోజే 45 కోట్లు మంజూరు చేశారని జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ అన్నారు.



మంగళవారం తన నివాసంలో ఇమామ్ మోజులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 టిడిపి ప్రభుత్వ హయాంలో ఇమాములకు 3000 వేతనం మోజులకు 5000 రూపాయల వేతనం అందించాలని గుర్తు చేశారు. 2024 ఎలక్షన్స్ సమయంలో వారి వేతనాలు పెంచి వారికి అండగా నిలబడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సోమవారం జరిగిన ఇఫ్తార్ విందులో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసి మరుసటి రోజు మంగళవారం ఇమామ్లకు 6000 మోజ్ లకు పదివేల రూపాయలు వేతనం పెంచుతూ 45 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వెలకట్టలేనివని ఆమె అన్నారు. తామంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడతామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ షరీఫ్ కరిముల్లా ముస్లిం మైనార్టీలు ఇమామ్ మోజులు పాల్గొన్నారు.

# సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు ప్రధానం

**తెనాలిటౌన్, మార్చి17, (ప్రభాతవార్త):** విభిన్న రంగాలలో ప్రతిభా వంతులైన మాన్యులకు సాయిమంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాలను అందజేశారు .మంగళవారం స్థానిక గంగానమ్మ పేటలోని శశి వేదిక ఫంక్షన్



హాల్లో సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శశి గ్రూప్స్ అధినేత ఉప్పల వరదరాజులు, తెనాలి రైల్వే స్టేషన్ మేనేజర్ టీవీ రమణ, ఔషధ నియంత్రణ శాఖ అధికారి జే.వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో తమకు చేతనైన సహాయం అందించాలని దృక్పథం తో సాయి మంగా వెల్ఫేర్ సొసైటీని స్థాపించామని, ఇప్పటివరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించామని, గత సంవత్సరం వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి ఉగాది పురస్కారాలను అందజేశామని, అదే విధంగా ఈ సంవత్సరం విభిన్న రంగాలలో నిష్ణాతులైన మాన్యులకు ఉగాది పురస్కారాలను అందజేయడం జరిగిందన్నారు. పురస్కార గ్రహీతలైన డాక్టర్ పి.వెంకటేష్, సమాచార పౌర సంబంధాల శాఖ ఆర్జెడి, టీ.కస్తూరి, ఆధ్యాత్మికవేత్త నరేంద్ర దాస స్వామి, వీరబ్రహ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇ. ఎల్.వి. అప్పారావు, ప్రముఖ జర్నలిస్టు అంబటి శ్యాంసాగర్ లను ముఖ్య అతిధుల చేతుల మీదుగా శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ముందుగా బ్రహ్మశ్రీ నోరి కోదండ రామ్ ఉగాది ప్రవచనం నిర్వహించారు. అనంతరం బ్రహ్మశ్రీ నోరి కోదండరాంకు ప్రవచన ప్రావీణ్య, వ్యాఖ్యాన వరన్య, సంకీర్తన దురిణ, బిరుదు ప్రధానంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సుధాకర్, రామకృష్ణారెడ్డి, సత్యదేవ్, సురేష్, పూర్ణ, కిరణ్, తన్నీరు శివశంకర్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# 18 నుంచి దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

**గంపలగూడెం, మార్చి 17, ప్రభాతవార్త:** దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఈ నెల 18 నుంచి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 40శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉంటే ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు తిరువూరు డిపో మేనేజర్ ఏ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆర్టీసీ బస్ పాస్ తో పాటు సదరమ్ సర్టిఫికెట్ చూపి ఈ సదుపాయం పొందవచ్చని సూచించారు.

# ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై భారీ ఊరట!

## -50శాతం వడ్డీ మాఫీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### -పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి: మునిసిపల్ ఆర్వో సుబ్బారావు

**చిలకలూరిపేట, మార్చి 17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే కీలక నిర్ణయం తీసుకుంది అని చిలకలూరిపేట మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు మీడియాతో ఆయన మాట్లాడుతూ జీఓ ఎంఎస్ నం. 58, తేదీ 16032026 ప్రకారం ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై ప్రత్యేక 'వన్ టైం స్కీమ్'ను ప్రకటించిందని, ఈ పథకం ద్వారా పన్ను చెల్లింపుదారులకు 50 శాతం వరకు వడ్డీ మాఫీ ఇవ్వనున్నారు. ముఖ్యంగా అసలు పన్ను (ప్రిన్సిపల్ ట్యాక్స్) మొత్తాన్ని 100 శాతం చెల్లించిన పక్షంలో, పేరుకుపోయిన వడ్డీపై సగం వరకు రాయితీ లభించనుంది. దీని వల్ల బకాయిల భారం తగ్గి, పన్ను చెల్లింపుదారులు సులభంగా బకాయిలను క్లియర్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం కల్పించిన ఈ వెసులుబాటు 31032026 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. కాబట్టి సంబంధితులు ఈ గడువు లోపు అవకాశాన్ని చిలకలూరిపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచనలు చేశారు.



# రజక కాలనీలో తాగునీటి సమస్యల పరిశీలన

**చిలకలూరిపేట, మార్చి 17, ప్రభాతవార్త:** పట్టణంలోని రజక కాలనీలో ఎదురవుతున్న తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ మంగళవారం కాలనీలో పర్యటించారు. స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో స్వయంగా వచ్చి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



# సాతులూరు రెడ్డిపేరంటాలమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్

**నాదెండ్ల, మార్చి 17, ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డి పేరంటాలమ్మ తల్లి దేవస్థాన మొదటి వార్షికోత్సవ సందర్భంగా వేడుకల్లో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు జంపాని లక్ష్మీనారాయణ, గడ్డం బుచ్చారావు, నార్నె సాంబశివరావు, వజ్జా రవికుమార్ , గొట్టిపాటి ఆనంద్ బాబు, ఈదర పోలయ్య ,గొర్రె శివ, నర్రా బుజ్జి , వేజెండ్ల కోటేశ్వరరావు , వేజెండ్ల కోటి, గరికపాటి వెంకట్రామయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను మరింత చేయాలి

**చిలకలూరిపేట, మార్చి 17, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను మరింత విస్తృతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి శ్రీదేవి అన్నారు. నరసరావుపేట పోస్టల్ డివిజన్




పరిధిలో చిలకలూరిపేట మండలంలోని వేలూరు గ్రామ బ్రాంచ్ ఆఫీస్ ను శ్రీదేవి మంగళవారం సందర్శించారు.. చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శ్రీనివాసమ్ ఫంక్షన్ హాల్ నందు చిలకలూరిపేట సబ్ డివిజన్ పరిధిలోని 16 బ్రాంచ్ ఆఫీసుల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రమాణాలు బలోపేతం, బ్రాంచ్ ఆఫీసుల ఆర్థిక స్థిరత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బ్రాంచ్ పోస్ట్మాస్టర్లు వ్యాపార అభివృద్ధి, ఆదాయ వృద్ధి, వినియోగదారుల చేరువ అయ్యే కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలన్నారు. తపాలా సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కారిచోల గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నాగలక్ష్మి మరియు గోవిందాపురం గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రమాదేవి గొట్టిపాడు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఉదయలక్ష్మి లను అభినందించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించి సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు నిబద్ధతతో పని చేస్తామని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ యు.విజయ్ కుమార్, చిలకలూరిపేట పోస్టర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎంఒ వెంకం రాజు, ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఏఎం కళాశాలలో వర్క్‌షాప్

నరసరావుపేట టౌన్, మార్చి 17 ప్రభాతవార్త ::స్థానిక ఎం.ఏ.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బిజినెస్ మోడల్ కాన్వాస్ మరియు బిజినెస్ మోడల్ ఫిట్ పై మంగళవారం ఒకరోజు




వర్క్‌షాప్ నిర్వహించారు. వివరాలనుకళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు వరంగల్, ఎస్.ఆర్. యూనివర్సిటీ నుంచి రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ గురునాదం గోలి విచ్చేసి, వ్యాపార వ్యూహాలు మరియు ఎంట్రప్రెన్యూర్షిప్ రంగంలో తన అనుభవాన్ని పంచుకున్నారు. బిజినెస్ మోడల్ కాన్వాస్‌లోని ముఖ్య అంశాలైన వాల్యూ ప్రపోజిషన్, కస్టమర్ సెగ్మెంట్స్, రెవెన్యూ స్ట్రీమ్స్, కాస్ట్ స్ట్రక్చర్ వంటి విషయాలను విద్యార్థులకు సులభంగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాపార రూపంలోకి మార్చుకోవడం, వాటిని సక్రమంగా అమలు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు, వైస్ ప్రిన్సిపాల్ జె. రవిశంకర్, రాధికా, నవీన్, సితార, ఫణి బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. .. కబడ్డీ పోటీలలో ఎం ఏ ఎం కు ప్రథమ స్థానం.. .. చలపతి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఈనెల 13.14 నిర్వహించిన నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో ఎంఏఎం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కబడ్డీ విభాగంలో ఫస్ట్ ప్లేస్ సాధించారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎం. రామ శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణిస్తున్నారని కోరారు. ముందుగా కబడ్డీ జట్టు విజేతలను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె. సన్నీ డేనియల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రామారావు, అధ్యాపకులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# నరసరావుపేట ఆర్‌డీఓగా బాలకృష్ణ నియామకం

**నరసరావుపేట మార్చి 17, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డీఓ)గా కె.బాలకృష్ణ నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో ఆయన నందిగామ ఆర్‌డీఓగా పనిచేస్తూ నరసరావుపేటకు ట్రాన్స్ ఫర్ అయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇక్కడ పనిచేస్తున్న కె.మధులతను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం విధితమే. ఇప్పటివరకు గురజాల ఆర్‌డీఓ మురళీకృష్ణ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.



# పోటీలలో విక్టరీ (భావన)డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త :** స్థానిక భావన డిగ్రీ కాలేజీ (విక్టరీ డిగ్రీ కాలేజీ )విద్యార్థులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కళా నిర్వహించిన అంతర్ కళాశాలల ఖో ఖో బాయ్స్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ ఏడాది బాయ్స్, బాలికల జట్లు యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు. వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను యూనివర్సిటీ స్థాయిలో రాణించటం గొప్ప విశేషం అన్నారు. క్రీడలలో నైపుణ్యం సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఖో ఖో కోచ్ అనిల్, పిఈటి శాంసన్ ను వారు అభినందించారు. అదేవిధంగా కోకో యూనివర్సిటీ సౌత్ జోన్ కు హర్ష, మస్తాన్లు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలియజేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.



